# సూర్య

చిత్తూరు | తిరుపతి

మంగళవారం | 05 మార్చి 2024 | పేజీలు 11


## శ్రీశైలం మల్లన్నకు టీటీడీ నుండి పట్టు వస్త్రాలు



పట్టు వస్త్రాలు తీసుకెళుతున్న ఈవో ధర్మారెడ్డి

### స్వామివారికి సమర్పించిన ఈవో ధర్మారెడ్డి

**తిరుమల, మేజర్‌న్యూస్**

శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తరపున టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి సోమవారం సాయంత్రం పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీశైలంలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. మార్చి 1న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 11వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయ. ఆలయం వద్దకు చేరుకున్న ఈవోకు శ్రీశైలం ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, ఈవో పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ అధికారులు వీరికి తీర్థ, ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ పారు పత్తేదారు తులసీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

---

### ఆధ్యాత్మిక పాదయాత్రకు..

## అపూర్వ ఆదరణ

**ప్రతి గ్రామంలో హారతులు...**

**కల్యాణ వెంకన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి**

**తుమ్మలగుంట నుంచి శ్రీనివాసమంగాపురంకు సాగిన పాదయాత్ర**

**ఎమ్మెల్యే చెవిరెడ్డిచే దశాబ్ద కాలంకు పైగా కొనసాగుతున్న సంప్రదాయం**

**ప్రతి పంచాయతీలో భాగస్వామ్యమైన గ్రామ పెద్దలు**

**భక్తుల గోవింద నామ స్మరణలతో మారు మోగిన పల్లెలు**



పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్...**

“భక్తుల గోవింద నామ స్మరణలు.. చెక్క భజనలు.. కోలాటాలు.. డప్పు కళా కారుల వాయిద్యాలు.. వేద మంత్రాలు నడుమ ఆ ధ్యాత్మిక పాదయాత్ర శోభాయమానంగా సాగింది.” చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన గరుడ వాహన సేవకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం తిరు పతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు, శేష మాలలతో కూడిన సారెను శ్రీనివా సమం గాపురం వరకు బయ లుదేరిన ఆధ్యాత్మిక పాద యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గ్రా మాల్లో ప్రతి ఇంటా హారతి పట్టి స్వాగతం పలికారు

2లో..

---

## రూ.59 కోట్లతో అభివృద్ధి పనులు

**ప్రారంభించిన మంత్రులు పెద్దిరెడ్డి, కొట్టు సత్యనారాయణ**



శంఖుస్థాపన చేస్తున్న మంత్రులు కొట్టుసత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో సోమ వారం రాష్ట్రఉప ముఖ్యమంత్రి , దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర విద్యుత్, అ టవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లు రూ .59 కోట్లతో పలు పనులకు ప్రారంభోత్సవాలు, శం కు స్థాపనలు చేశారు.ఈ కార్యక్రమం లో మంత్రుల తో పాటు చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, జెడ్.పి చై ర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఆలయం వద్ద రూ.4.86 కోట్ల తో స్వామివారి లడ్డు పోటు రెండు, మూడు అంత స్తులు భవనంను, రూ.12.12 కోట్లతో వినాయక స దన్ రెండు, మూడు అంతస్తుల భవనాన్ని, రూ.5 కో ట్లతో 750 మీటర్ల పొడవు నిర్మించిన నూరు అడు గుల రోడ్డను, రూ.30 లక్షలతో గోశాల కాంపౌండ్ వాల్ ను, రూ.32 లక్షలతో చెత్త నుంచి సంపద త యారు చేసేందుకు బృందావనం నిర్మాణంను మ ంత్రులు ప్రారంభించారు.

మిగతా 3లో

---

### వీరప్పన్ స్మారక స్థూపమే కొంప ముంచుతుందా..

## చిక్కుల్లో కుప్పం వైసిపి అభ్యర్థి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

చట్టం తెలియకపోవడం తప్పు కాదు, తెలుసుకోకపోవడం తప్పంటా రు’ న్యాయకోవిదులు. చట్టసభల్లో పెద్ద సభగా పిలిచే శాసనమండలికి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార పార్టీ అభ్యర్థి భరత్.. చట్టం ముందు దోషిగా తేలిన ఓ స్మగ్లర్ సంస్మరణ సభకు వెళ్లి చిక్కుల్లో పడడం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నియాంశమైంది.కోసే రామస్వామి వీరప్పన్ గౌండర్.. అంటే ఎవరో తెలియదు. గందపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ అంటే ఇట్టే గుర్తుపడతారు. గంధపు చెక్కలు, ఏనుగు దంతా లను అపహరించి, మూడు రాష్ట్రాల పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన వీరప్పన్ ఇప్పుడు మళ్లీ వార్తల్లో వ్యక్తి అయ్యారు. వైసీపీని చిక్కుల్లో పెట్టాడు.

మిగతా 2లో

---

### పిలిస్తే పలికే దేవుడు

## జంబుకేశ్వరుడు



4లో..

---



శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి

## ధ్వజారోహణం

**పులకించిన భక్తజనం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, దక్షిణ కైలాస వాసి శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ద్వాజారోహణం శివనామ స్మరణల నడుమ నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగావృషభ ధ్వజ సాంకేతంగా నిర్వహించిన మహా క్రతవు సోమవారం వేడుకగా నిర్వహించారు. శివుని గర్భాలయం ఎదురుగా ఉన్న ధ్వజ స్థంభం వద్ద వేడుకను నిర్వహించారు.అంబారిపై శివపార్వతులను ఓ వైపున విగ్నేశ్వరుడు, చండికేశ్వరుడు, ఉమాదేవి సమేత చంద్రశేఖరుడు, శ్రీవల్లీ దేవసేన సమేత కుమార స్వామి, త్రిశులాన్ని ఉంచి పూజలు నిర్వహించారు.

మిగతా 2లో

---

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్దే

## రాష్ట్ర ముఖ్యమంత్రి ధ్యేయం

**దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ**



2లో..

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రులు

మొదటిపేజీతరువాయి....

### ఆధ్యాత్మిక పాదయాత్రకు..

# అపూర్వ ఆదరణ



**దశాబ్దానికి పైగా కొనసాగుతున్న సాంప్రదాయం...** ఎమ్మెల్యే చెవిరెడ్డి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకు దశాబ్ద కాలంకు పైగా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకన్న ఆలయం నుంచి సారె (పట్టు వస్త్రాలు, శేష మాలలు) నడిచి వెళ్లి ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. సారె తీసుకు వెళ్లడంలో తనతో పాటు పల్లెల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడం పట్ల జనం నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆధ్యాత్మిక పాదయాత్రలో సారె ఎత్తుకుని వచ్చిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆలయంలో పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా గోవిందరథం...** ఆధ్యాత్మిక పాదయాత్రలో భక్తి గీతాలు ప్రచారం చేస్తూ కదిలే వాహనంలోని శ్రీవారి ప్రతిమకు పూజలు చేస్తుండటం భక్తులను ఆకర్షించింది. గోవిందరథం ముందు ప్రదర్శనగా వెళ్లిన చెక్క భజనలు, కోలాటాలు ఎంతో అలరించాయి. ఆలయంలో ప్రత్యేక దర్శనంఆధ్యాత్మిక పాదయాత్రలో నడిచి వచ్చిన భక్తులకు ఆలయంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. జనంతో కలసి పాద యాత్రగా శ్రీనివాస మంగాపురం ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి తో పాటు నడచి వచ్చిన భక్తులు అందరికీ ఆలయ అధికారులు దగ్గరుండి దర్శనం చేయించారు. అంతకు ముందు ఆలయం వద్ద తితిదే జేఈవో వీరబ్రహ్మం సారెను స్వీకరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.ప్రజల్లో భక్తిని పెంచడానికే తుమ్మలగుంట నుంచి ప్రారంభమైన ఆధ్యాత్మిక పాదయాత్ర ప్రతి పల్లెకు చేరింది. పల్లెల్లో ఆధ్యాత్మికత, ప్రజల్లో భక్తి భావాలను పెంచడం కోసం పాదయాత్రను పల్లెపల్లెలోకి తీసుకుని వెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు. తమ గ్రామానికి వచ్చిన సారెను ఆయా గ్రామాల పెద్దలు భక్తితో స్వీకరించి తలపై పెట్టుకుని గ్రామ పొలిమేర్లు దాటించడం, ప్రతి గ్రామంలో పెద్దలు, మహిళలు సారె ఎత్తుకుని గోవింద నామ స్మరణలతో ముందుకు సాగడం ఒక అద్భుతమైన ఘట్టమన్నారు.

## పంట నమోదు తప్పనిసరి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రైతులు తాము పండించిన పంటలను తప్పక నమోదు చేసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు అన్నారు. సోమవారం కోగిలేరు రైతు భరోసా కేంద్రంలో రబీ సీజన్లో పంచాయతీ పరిధిలో రైతులు పండించిన పంటలను నమోదు చేసిన వివరాలను సూచిక బోర్డులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ఈక్రాప్ ద్వారా తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన పంట నమోదు వివరాల జాబితాలో ఏవేని అభ్యంతరాలు ఉంటే ఈ నెల 7 లోపు రైతు భరోసా కేంద్రంలో తెలియజేసి సరి చేసుకోవాలన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. సచివాలయ సెరికల్చర్ అసిస్టెంట్ నరేష్, వాలంటీర్ లోకేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.



### చిక్కుల్లో కుప్పం వైసిపి అభ్యర్థి

# వీరప్పన్ స్మారక స్థూపమే కొంప ముంచుతుందా..

తమిళనాడు- కర్నాటక సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాలను హడలెత్తించిన వీరప్పన్ ఇప్పుడు కొందరి పాలిట దేవుడు కావడమే వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టింది. వీరప్పన్ ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతంలోని వన్నె కుల క్షత్రియ సామాజిక వర్గం పాలిట దేవుడిగా మారారు. పోలీసుల చేతిలో హతమైన వీరప్పన్ జ్ఞాపకార్థం స్మారక స్తూపం నిర్మించి, ఆయన ఫోటోకు దండేసి దండం పెట్టి నివాళులు అర్పించే పని కుప్పంలో మొదలైంది. చిత్రంగా ఈ సంస్మరణ కార్యక్రమానికి అధికార పార్టీ వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ వి. కృష్ణ రాఘవ జయేంద్ర చైతన్య భరత్ ఎలియాస్ భరత్ ను, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, రెస్కో ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డిని వన్నె కుల క్షత్రియ సంఘం ముఖ్యఅతిథులుగా ఆహ్వానించింది. వీళ్లు కూడా వెనకా ముందు ఆలోచించకుండా ఈ కార్యక్రమానికి హాజరై సందడి చేయడమే వివాదానికి కారణమైంది. చట్టం దృష్టిలో దోషిగా ఉన్న వ్యక్తి సంస్మరణకు ఎలా వెళతారంటూ విపక్షాలు, వైసీపీ అంటే గిట్టని వాళ్లు విరుచుకుపడుతున్నారు.

**కుప్పంలో వీరప్పన్ స్మారక స్థూపామ్...** ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ శాంతిపురం మండలం అబకల దొడ్డి పంచాయతీ కాకర్లవంకలో గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కు స్మారక స్థూపం నిర్మించారు. బీసీ సామాజిక వర్గంలో వన్నెకుల క్షత్రియ తెగకు చెందిన వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరప్పన్ సూపాన్ని ఆవిష్కరించడంతో పాటు ఆయన ఫోటోకు పూల మాల వేసిన భరత్ నివాళులర్పించారు. అక్కడి నిలబడి నవ్వుతూ ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈయనతోపాటు శాంతిపురం మండలం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు, రెస్కోవైస్ చైర్మన్ కోదండ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఇబ్బందుల్లో వైసీపీ భరత్?...** రాయలసీమ జిల్లాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎర్రచందనం స్మగ్లర్లు పెట్టుబడులు పెడుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు సహా చాలామంది ఎమ్మెల్యేలు పార్టీల నాయకులు కూడా ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్సీ భరత్ స్మగ్లర్ వీరప్పన్ స్మారక స్తూపం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం వివాదాలకు ఆస్కారం కలిగింది. ఇది కాస్త ప్రస్తుతం వైరల్ కావడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. నష్టనివారణ చర్యలపై తలలు పట్టుకున్నారు. ఇటీవలే ఓ ఫారెస్ట్ గార్డును గంధపు చెక్కల దొంగలు లారీతో తొక్కించి ప్రాణం తీసుకున్నారు. ఆ ఫారెస్ట్ గార్డుకి రాష్ట్ర ప్రభుత్వం రూ.30 లక్షల నష్టపరిహారం చెల్లించింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ ఈ కార్యక్రమానికి హాజరుకావడమంటే స్మగ్లర్లకు తోడ్పాటు ఇవ్వడమేనా అని విపక్షాలు విమర్శలకు దిగాయి. రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుంచి టిడిపి చీఫ్ చంద్రబాబు నాయుడు పై పోటీకి ఎమ్మెల్సీ భరత్ అభ్యర్థిగా ప్రకటించారు. కుప్పం నుంచి భరత్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి పదవి కూడా ఇస్తానని వైయస్సార్సీపి అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. సరిగ్గా ఇటువంటి సమయంలో భరత్.. వీరప్పన్ సంస్మరణ సభకు వెళ్లడం ఏ మలుపు తిరగబోతుందోనన్న చర్చ చిత్తూరు జిల్లా అంతటా మొదలైంది.

**సంచలనం కోసమా, ఓట్ల కోసమా...**

భరత్ ను వన్నెకుల క్షత్రియ తెగ ఆహ్వానించినా.. ఆయన వెళ్లకుండా ఉంటే బాగుండేదన్న అభిప్రాయాన్ని తిరుపతికి చెందిన ఓ సీని యర్ జర్నలిస్టు వ్యక్తం చేశారు. ఆ సామాజిక వర్గం ఓట ర్లను ఆకట్టుకునేందుకు భరత్ వెళ్లి ఉండవచ్చుననే అభిప్రా యమూ ఉంది. ఇవన్నీ ఎలాగున్నా పెద్దల సభకు ప్రాతిని ధ్యం వహిస్తున్న భరత్ కు చట్టం గురించి తెలిసి ఉండాలి కదా అనేది ఆ జర్నలిస్టు వాదన. భరత్ చర్య.. చట్టం ముందు దోషులుగా నిలబడ్డవారిని సమర్థించిన ట్టయిందన్న చర్చ జోరుగా సాగుతోంది.



### దానినేడు ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా నిలబడతా

### పులివర్తి నాని

తిరుచానూరు(మేజర్ న్యూస్): తిరుపతి రూరల్ మండలం, దామినేడు ఇందిరమ్మ గృహాల్లో ప్రజల ఓట్ల పై ఉన్న శ్రద్ధ మౌలిక వసతులు కల్పించే దానిపై కూడా ఉండాలని హితవు పలికిన చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. దామినేడు చెత్త డంపింగ్ యార్డ్ ను తలపిస్తోందని మండిపడ్డారు. పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక్క రోజు కాదు.. కాదు.. ఒక్క గంట ఇక్కడ ఉంటే ప్రజల దయనీయ పరిస్థితి తెలుస్తుందని దుఃఖించారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన దామినేడులో పర్యటించారు. అండర్ డ్రైనేజ్ లేకపోవడంతో మురుగునీరు రోడ్లుపై పారుతుంది. ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. ఈగలు, దోమలు, పాములు, విష పురుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతుంది. అంతు చిక్కని రోగాలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తమ సమస్యలను పులివర్తి నానికి వివరించారు. అక్కడి పరిస్థితులను చూసిన ఆయన చలించిపోయారు. సొంత నిధులతో 4 జెసిబిలు, 5 ట్రాక్టర్లు, సెప్టిక్ వాటర్ ట్యాంకర్, 20 మంది పిలిపించారు. పార్టీ నేతలు, పారిశుధ్య కార్మికులతో కలిసి ఆయనే స్వయంగా కాలువలు వ్యర్థాలను, గృహాల మధ్య ఉన్న చెత్తాచెదారం శుభ్రం చేశారు. స్వయంగా బ్లీచింగ్ చల్లారు అనంతరం అక్కడి స్థానిక కార్యకర్తల చేత బ్లీచింగ్ చల్లించి క్లోరినేషన్ చేయించారు. 2019లో దామినేడులో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. రెండు పుణ్యక్షేత్రాల మధ్యలో ఉన్న దామినేడు గ్రామంలోని ప్రజలను పాలకులు ఓటర్లుగా చూస్తున్నారే తప్ప మనుషులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా నియోజకవర్గంలో సమస్యలు ఏమీ లేవని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఒకసారి దామినేడులో పర్యటించాలని సూచించారు. 2019లో ఓట్లు కోసం వచ్చిన ఎమ్మెల్యే ఆ తర్వాత కనిపించకుండా పోయారని స్థానికులు అంటుంటే బాధ వేస్తుందన్నారు. ఒక్క అవకాశం ఇస్తే దామినేడు రూపురేఖలు మార్చేస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ రెడ్డి, రమణా రాయల్ తిరుచానూరు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ,జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్,చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో చోరీ

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణ శివారులో పిచ్చాటూరు ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీలో కూరగాయల సుకుమార్ భార్య లలిత నివాసం ఉంటుంది. ఈమె ఇంటిలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా..రాజీవ్ నగర్ లోని స్వామి హొటల్ వెనుక పక్క నివాసం ఉంటున్న లలిత ఈమె భర్త సుకుమార్ గత కొద్ది నెలల క్రితం మృతి చెందాడు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లలిత ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుంది. ఈమె గత నెల 24 వ తారీఖు న శనివారము ఆమె అమ్మగారి ఊరు అయిన తొట్టంబేడు మండలము లోని కొత్త కన్నలి గ్రామానికి వెళ్ళింది. అక్కడి నుంచే కంపెనీ కి వెళ్తుండేది అక్కడ నుంచి నాలుగవ తేదీ సోమవారం ఆమె సొంత ఇంటికి వచ్చింది. ఆమె తెల్లవారి ఎనిమిది గంటలకు ఇంటికి వచ్చేసరికి తలుపు పగలగొట్టి ఉండడంతో ఇంటిలోకి వెళ్లి చూసుకునేసరికే బీరువా పగలకొట్టి దొంగతనం చేసినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించింది తొట్టంబేడు ఎస్సై రాఘవేంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆమె ఇంటిలో 8 గ్రాములు బంగారు 20 వేలు నగదు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఆయన అన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆయాలు అభివృద్దే ముఖ్యమంత్రి ధ్యేయం

### దేవాలయాలు లేని గ్రామం ఉండకూడదన్నది ముఖ్యమంత్రి సంకల్పం... డిప్యూటీ సి ఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

**ఐరాల,(మేజర్ న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో దేవలయా ఆభివృద్ధి చేస్తే నే తద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర డిప్యూటీ సిఎం, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో దేవాదాయ శాఖ మంత్రి, రాష్ట్ర విద్యుత్ అటవీ,పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో కలసి రూ.59 కోట్లతో పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం , దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లోనూ పూర్తి స్థాయిలో ప్రసాదం తయారీకి ప్రత్యేకమైన పోటు, భక్తుల రద్దీని బట్టి క్యూ కాంప్లెక్స్ లు, అన్నదానం స్టాల్స్, పార్కింగ్ సౌకర్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయ డం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక ఆలయానికి సంబం ధించి రూ.152 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభి ంచగా,అందులో రూ.23 కోట్లతో చేపట్టిన పనులు పూర్తి కాగా,రూ.18 కోట్లు వివిధ పనులు పురోగతిలో,రూ.44 కోట్లు పనులు ప్రార%శీ%భించాల్సి ఉందని తెలిపారు. ఈ ఆలయంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాళహస్తి, శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి మరియు విజయవాడ కనకదుర్గ ఆలయం లో రూ. 285 కోట్లు, అన్నవరం లో రూ.70 కోట్లు, సింహాచలం లో రూ.50 కోట్లు,ద్వారకా తిరుమల లో రూ.45 కోట్లు తో ఆలయాల్లో విశేషమైన సౌకర్యాలు కల్పించడానికి మాస్టర్ ప్లాన్ తయారు చేసి అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఆలయాల అభివృద్ధి కొరకు మునుపెన్నడూ లేని విధంగా శాస్త్రోక్తంగా పురాతన ఆలయాల పునర్నిర్మాణం, నూతన ఆలయాల నిర్మాణానికి సంబంధించి సిజిఎఫ్ నిధుల నుండి రూ.650 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దేవాలయాలు లేని గ్రామం అంటూ ఉండకూడదన్నదే ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం అర్చక స్వాముల జీతభత్యాలను పెంచడం, నూతన అర్చన స్వాముల నియామకం చేయడం జరిగిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యం తో శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా 3,750 దేవాలయాలు రూ. 370 కోట్ల తో ప్రతి గ్రామంలో దేవాలయాల ఏర్పాటు కు ప్రభుత్వం కృ షి చేస్తున్నదని తెలిపారు. ఆధ్యాత్మికత ను పెంపొందించే వి ధంగా దాదాపు 10 వేల దేవాలయాలకు ధూప, దీప, నైవే ద్యాలు అమలు చేయడంజరుగుతున్నదన్నారు.2019 ఎన్ని కల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా అర్చక స్వాములకు రూ. 5000 జీతం ఉన్న వారికి రూ.10,000 గా పెంచడం జరి గిందని, అర్చక స్వాములకు గతంలో రిటైర్మెంట్ ఉండే దని,ఇవాళ అర్చక స్వాములు ఆరోగ్యంగా ఉన్నంతవరకు రిటైర్మెంట్ లేకుండా కొనసాగించే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారని, వంశపారపర్య అర్చకత్వాన్ని కూడా 16 సంవత్సరాల నిండిన వారి కుటుంబానికి చెందిన వ్య క్తులు పరీక్ష లో పాసైన తర్వాత వారికి అర్చకత్వం ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య మంత్రి తన చిత్తశుద్ధి, సమర్థతతో రాష్ట్రాన్ని అగ్ర స్థానం లో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు.

# ఎడెక్స్ కంపెనీ ఒప్పందాన్ని రద్దు చేయాలి : పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్.ఆష



నిరసన తెలుపుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్ కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.ఆష డిమాండ్ చేశారు. తమ స్వార్థం కోసం ఎడెక్స్ కంపెనీ తో చేసుకున్నా రహస్య ఒప్పందాన్ని రద్దు చేయాలని సోమవారం ఎస్వీ యూనివర్సిటీలో పిడిఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి ఆర్. ఆష మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రంలో అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, యూనివర్సిటీలలో కనీస మౌలిక వసతులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు విద్యార్థిలు లేక ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు ఆన్లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ అనే కంపెనీతో టెండర్లు లేకుండా 50 కోట్లు చెల్లించేలా ఆసంస్థ ఎలా ఒప్పందం చేసుకున్నారని ప్రశ్నించారు. ఈ 50 కోట్ల రూపాయలతో డిగ్రీ పీజీ కళాశాలలో ఉన్న అనేక సమస్యలను పరిష్కారం చూపచ్చున్నారు. ప్రభుత్వ కళాశాలలో సమస్యలు పరిష్కరించకుండా ఎడెక్స్ కంపెనీ ఇచ్చే ఆన్లైన్ కోర్సుల ద్వారా నైపుణ్యాన్ని అందిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. కరోనా సమయంలో ఆన్లైన్ తరగతుల కారణంగా విద్యార్థుల శక్తి, సామర్థ్యాలు పడిపోయాయని, ఒకవైపు నివేదికలు చెబుతుండగా మరోవైపు ఆన్లైన్ విధానం నైపుణ్యాన్ని అందిస్తామని ప్రభుత్వాలు ప్రచార ఆల్బటాలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న బైజూస్ ఒప్పంద కారణంగా స్కూల్ ఎడ్యుకేషన్ ఎన్నో ఇబ్బందులకు గురి అయింది అన్నారు.

ఆన్లైన్ విద్య పేరుతో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయుల పోస్టుల నియామకాల నియామకాలు గాలికి వదిలేసిందని ప్రభుత్వం పై మండిపడ్డారు. దీనితో ప్రత్యక్ష బోధన కరువై ఆన్లైన్ పాఠాలు అర్థం కాక, పరికరాలు పనిచేయక విద్యా ర్థులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కనుక ఏకప క్షంగా తీసుకున్న ఈ చీకటి ఒప్పందం ఎడెక్స్ కంపెనీకి కాసుల వర్షం కురిపించి పేద బడుగు మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందని, కనుక ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్రవంతి, శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



**కార్వేటినగరం(మేజర్‌న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 38 విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయ లు రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 29 వ తేది నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసి ఆధ్వర్యంలో నిర్వహించినా జాబ్ మేళాలో కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 55 మంది పాల్గొనగా అందులో 38 విద్యార్థులకు సోమవారం సంబంధిత కంపెనీ వారు ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానం పై పట్టు కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు. కళాశాల జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత, జేకేసి మె ంటార్ టి.లోకేశ్వర్, అధ్యాపకులు బాల సుబ్రమణ్యం ఆ చారి, సుబ్బారావు, హరిబాబు, కార్తీక్, రాజశేఖర్, విశ్వ నాథం, జోగి ప్రసాద్, సరిత, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు

## రూ.59 కోట్లతో అభివృద్ధి పనులు


హెూమం చేస్తున్న మంత్రులు

**శంకుస్థాపనాలు:** రూ.1.10 కోట్లతో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంకు, రూ.24 కోట్లతో నిర్మించనున్న శ్రీ గణేష్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి, రూ.3.50 కోట్లతో నిర్మించనున్న నిత్యాన్నదాన ప్రసాద భవనానికి, రూ.1.10 కోట్లతో నిర్మించనున్న నదీ స్నానపు ఘట్టాలకు, రూ. 3.30 కోట్లతో దాతల సహకారంతో నిర్మించనున్న విఐపి అతిథి గృహానికి, స్వామివారి ఆలయ సమీపము వద్ద రూ.25 లక్షలతో నిర్మించనున్న నూరు అడుగుల రోడ్డు నిర్మాణానికి, నేషనల్ హైవే -140 జాతీయ రహదారి వద్ద రూ.3.25 కోట్లతో నిర్మించునున్న కాంపౌండ్ వాల్ మరియు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంల చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహ న్, డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, జెడ్పి వైస్ ఛైర్మన్ ధనుంజయ రెడ్డి, రాష్ట్ర పాల ఏకిరీ కార్పొరేషన్ ఛైర్మన్ కుమార రాజా ,జెడ్ పి సి ఈ ఓ గ్లోరియా,కాణిపాకం పాలక మండలి ఛైర్మన్ మోహన్ రెడ్డి,ఈఓ వెంకటేశు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





## కాణిపాకం గణనాథుని సేవలో పలువురు ప్రముఖులు


మంత్రులను సన్మానిస్తున్న దృశ్యం

**ఐరాల,(మేజర్‌న్యూస్)** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ఉప ముఖ్య మంత్రి ,రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు పార్ల మెంట్ సభ్యులు, రెడ్డెప్ప ,పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ లు సోమవారం ఉదయం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి అలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు,ఆలయ ఉపప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్, గణేష్ స్వామి,వేదపండితులు రాజగోపురం వద్ద ఘనంగా పూర్ణకుంభలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.తరువాత వారికి ఆలయ అశ్వ రచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్,ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు,చిత్ర పటాలు ,పట్టు వస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి ష న్మోహన్ ,డిఎఫ్ ఓ చైతన్యకుమార్ రెడ్డి, చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీనివాసులు( వాసు)పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునిల్ కుమార్ రాష్ట్ర మాజీ ఆర్టీసీ ఛైర్మెన్ విజయనంద రెడ్డి, ఐరాల జడ్పి టి సి సభ్యురాలు సుచిత్ర , ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు నరసింహులు శెట్టి,రవీంద్రడు, ప్రతిమ,కాంతమ్మ, గోపి, ఈ ఈ వెంకట నారాయణ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి ,రవీంద్రబాబు,ఎస్వీ కృష్ణా రెడ్డి,హరి మాధవరెడ్డి, సూపర్ డెంట్లు వాసు, కోదండపాణి, కాంట్రక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో ప్రజా పోరుకు స్పందన


ప్రజాపోరు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రామచంద్రపురం మండలం చుట్టుగుంట రామాపురంలో సోమవారం నిర్వహించిన ప్రజా పోరు యాత్రకు స్పందన లభించింది. దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజేపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి చేసిన అభివృద్ధి గురించి వివరించారు ఈకార్యక్రమంలో చంద్రగిరి అసెంబ్లీ ఇంచార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు తో పాటు మండల అధ్యక్షులు జనార్ధన్ నాయుడు , ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి ,మండల జనరల్ సెక్రెటరీ గోపీనాథ్ రెడ్డి ,ప్రభాకర్ నాయుడు ,రాజీవ్ , మనోహర్ రెడ్డి , ప్రసాద్ , హరి నాయుడు మోర్చా అధ్యక్షులు,కన్వీనర్లు,బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కార్మికుల శ్రేయస్సు...గ్రామోదయ సంస్థ ధ్యేయం


మాట్లాడుతున్న నాయకులు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** కార్మికుల శ్రేయస్సు.గ్రామోదయ సంస్థ ధ్యేయం అని గ్రామోదయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ దొరస్వామి తెలి పారు. జాతీయ కార్మికుల భద్రత దినో త్సవం " పురస్కరించుకుని దొరస్వామి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అన్నమయ్య సర్కిల్ లోని తుడా భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో జాతీయ కార్మికుల భద్రత దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె పి సి సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్‌జగదీష్ గ్రామోదయ సమితి, జిల్లా ఎయిడ్స్ నివారణ ని యంత్రణ సంస్థ సంయుక్త ఆ ధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వారి నుంచి స్పందన లభిం చింది. ఇప్పటికే గ్రామోదయ సంస్థ ద్వారా కార్మికుల భద్రతను గురించి వారి భవిష్యత్తును గురించి వివ రించడం జరిగిందని దొర సామి తెలిపారు.ఈ సందర్భంగా కార్మికులకు ఆరోగ్య పరిశీలన నిర్వ హించారు. మన సంస్కృతి కళా బృందం కా ర్యదర్శి కే రెడ్డప్ప, ఎస్. హరినాథ్, ఎస్ వి ఆర్ ఆర్‌ఐసిటిసి కౌ న్సిలర్ అప్ప లరాజు, ఎ ల్టి సుబ్బారెడ్డి, డిఎస్‌ఆర్‌సి కౌన్సిలర్ ప్రతాప్, జెపిసి కన్స్ట్రక్షన్ మేనేజర్ రవి, శ్రీనివాసులు, ఎస్‌జిఎస్ తుడా ఇంజనీర్స్ గ్రామాల సంస్థ డాక్టర్ పాండు రంగ విటల్, కౌన్సిలర్ వరలక్ష్మి, సిబ్బంది ఎర్రయ్య శైలజ సాయి, కన్నయ్య వలస కార్మి కు,ఎస్ వి ఆర్ అం బ్లడ్ మోడల్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కొండ మల్లేశ్వర స్వామి సన్నిధిలో తులాభారం


స్వామి వారి సన్నిధిలో తులాభారం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ కొండ మల్లేశ్వర స్వామి సన్నిధిలో తులాభారం సోమవారం జరిగింది. కసవనూరు గ్రామానికి చెందిన హరి రెడ్డి, ఉభయ దారులుగా వ్యవహరించారు. స్వామివారిని పుష్పాలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. హారతి, అభిషేకములు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఉభయ దారులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. భక్తులు పంచ ముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఉభయ దారులు స్వామివారి సన్నిధిలో తులాభారం జరిపించారు.

## భరతనాట్య కళాకారుడు పి.శరత్ చంద్రకు ఆహ్వానం పలికిన పశుపతినాథ్ దేవస్థానం.



**తిరుచానూరు (మేజర్ న్యూస్) :** తిరుపతికి చెందిన ప్రముఖ భరత నాట్య కళాకారుడు డాక్టర్ పి శరత్ చంద్రను నేపాల్ పశుపతినా థ్ దేవస్థానం ఆహ్వానిం చింది.మహా శివరాత్రి సంద ర్భంగా మార్చ్ 6,7,8 వ తేదీలలో నేపాల్ లోని కాట్మరు నగరం లో పశుపతినాథ్ ఆలయంలో జరిగే శివ రాత్రి ఉత్సవాలలో భాగంగా భరతనాట్య ప్రదర్శనకు గాను ఆహ్వానం పలికి నట్లు శరత్ చంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపతినాథ్ దేవస్థా నం నుండి ఆహ్వానం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 6 వ తేదీ ఢిల్లీ నుంచి కాట్మండు బయలుదేరుతునట్లు తెలిపా రు.దేశ ,విదేశాల్లో భారతీయ కలలను ప్రదర్శిస్తూ, భారతీ య సంస్కృతి, సాంప్రదాయ, ప్రాచీన కళలను వాటి విశిష్ట తను ప్రపంచ దేశాలకు తన నృత్యం తో తెలియచేయడం తన పూర్వ జన్మసుకృతం గా భావిస్తున్నట్లు శరత్ చంద్ర సంతోషం వ్యక్తపరిచారు. ఈ అవకాశం కల్పించిన టువంటి పశు పతి క్షేత్ర వికాస్ కొష్ ,పశుపతి డెవలప్మె ంట్ ,శివరాత్రి వ్యవస్తాపం సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మొదటిపేజీతరువాయి....



వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి

## ద్వాజారోహణం



పూజది కార్యక్రమం అనంతరం భక్తులు సమర్పించిన నూతన వస్త్రాలతో వృషభ ధ్వజ పటాన్ని ధ్వజ స్థంభం మీదకు అధిరోహించారు. భక్తుల శివనామస్మరణలతో స్వామివారి ద్వాజారోహణ కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, సతీమణి బియ్యపు వాణి రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ కాళహస్తి పట్టణం ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

### వెండి అంబారీలపై స్వామి అమ్మవార్ల పుర విహారం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లు వెండి అంబారిలపై పురవీధులలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. శివపరివారమైన వినాయక స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత కుమార స్వామి, శివుని భక్తుడైన భక్తకన్నప్ప, చండికేశ్వరుడు వెంటరాగా సర్వాలంకార సోబితులైన శివపార్వతులు పురవీధులలోకి వేంచేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ముక్కంటి తన పరివారంతో పురవీధులలోకి వేంచేయగా స్వామివారికి భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. స్వామి అమ్మవార్ల ఊరేగింపులో భజనలు, కోలాటాలు భక్తులకు కనువిందు చేశాయి



## బాబు సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధి

### క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీల ఆత్మీయ సమావేశంలో పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో 6 నియోజకవర్గాలకు చెందిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి తెలియపరచడమే తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ల ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ప్రతి నేత, కార్యకర్త ప్రతిరోజూ పార్టీ కోసం పనిచేయాలని, ప్రజల మధ్యనే ఉండాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చేపట్టనున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. వైసీపీ వైఫల్యాలపై అవగాహన కలిగించి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

### ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు మంత్రి చేతులు మీదుగా

## రూ,1కోటి 18లక్షలు పంట నష్టపరిహారం చెక్కు పంపిణీ



**ఐరాల,(మేజర్ న్యూస్)** ....ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లింపు లో భాగంగా సోమవారం కాణిపాకం లో మొత్తం 1021 మంది రైతులకు రూ. 1.18 కోట్లు పంపిణీ చేసిన రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదగా చెక్కులు పంపిణీ చేశారు. గత అక్టోబర్ నుండి మొత్తం 1304 ఎకరాల్లో పంట నష్టం జరిగినబాధితులకు మెగా చెక్ ను మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి అందజేశారు. గత ఏడాది అక్టోబర్ నుండి పంట నష్టపోయిన రైతులకు పూర్తిగా పరిహారం చెల్లించిన అటవీ శాఖ చెలించిందన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర డిప్యూటీ సి ఎం కొట్టు సత్యనారాయణ,చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డప్ప,జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్. ష ష న్మోహన్, డీఎఫ్ఓ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగేత్వరితగతిన తమకు పరిహారం చెల్లించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు బాధితులుతెలియజేశారు.ఏనుగుల కట్టడికి ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన అటవీ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి అటవీశాఖ అధికారులు వివరించారు.

## మోపురుపల్లి చెరువుకు బహిరంగ వేలం పాట నిర్వహించాలి

### పంచాయతీ అదాయానికి గండి కొట్టే వారిపై చర్యలు చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్,జిల్లా ఉన్నతాధికారులకు లేఖ పంపిన గ్రామస్థులు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా,వరదయ్యపాలెం మండలం,రాచర్ల పంచాయతీ మోపురుపల్లి చెరువుకు సంబందించి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండ,ఎటువంటి వేలంపాట లేకుండా,పంచాయతీ భవనాలకు గానీ, పంచాయతీ ప్రజలకు గానీ,ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా,లక్షల్లో ఉన్నట్టు వంటి చేపల సంపదను,గ్రామానికి సంబందించిన కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారని,అదే గ్రామ ప్రజలు కొందరు,ఎన్ని సార్లు చెప్పిన పంచాయతీ సెక్రటరీ,వాళ్ళతో చేతులు కలిపి చేపల సంపదను దుర్వినియోగం చేస్తున్నా రని, ఇందుకు సంబందించిన అధికారులపై విచారణ జరిపాలని జిల్లా ఉన్నత అధికారులను మోపురు పల్లి గ్రామస్తులు కొందరు వినతిపత్రం ద్వారా కోరారు. అదే గ్రామ ప్రజలమైన మేము ఎన్ని సార్లు చెప్పిన పంచాయతీ సెక్రటరీ,వాళ్ళతో చేతులు కలిపి చేపల సంపదను దుర్వినియోగం చేస్తున్నారని,ఇందుకు సంబంది ంచిన అధికారులపై విచారణ జరిపి,పంచాయతీకి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆనంద్, చంద్రశేఖర్, ఈవిరిభాష, సుబ్రమణ్యం, రాకేష్,ప్రసన్న కుమార్, ఆనయ్య, మస్తానయ్య, లోకేశ్‌లు సంయుక్తముగా వినతి పత్రం సమర్పించారు. తిరుపతి జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయతి అధికారి,తిరుపతి డిఎల్డిఒ,వరదయ్య పాలెం ఎంపిడిఓ,రాచర్ల పంచాయతి సెక్రటరీ,తిరుపతి, ఎచ్చాటూరు ఫిషరీస్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కు వినతిపత్రాలను ఫిబ్రవరి 26 తేదీన రిజిస్టర్ పోస్ట్ ద్వారా అందజేశారు. దీనిపై ఇంచార్జి ఈఓపిఆర్డి చిరంజీవిని వివరణ కోరగా,విచారణ జరిపి,తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పిలిస్తే పలికే దేవుడు జంబుకేశ్వరుడు

### కోరిన వారికి కొంగు బంగారమై పూజలు అందుకుంటున్న శివయ్య

### మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన జంబుకేశ్వరాలయం

### ఏర్పాట్లలో నిమగ్నమైన మంగళం ప్రజలు



మంగళం, మేజర్‌న్యూస్:పిలిచే పలికే దేవుడు జంబుకేశ్వరుడు. తిరుపతి అర్బన్ మండలం, కరకంబాడి రోడ్డు, మంగళం గ్రామంలో వెలసి కోరిన వారికి కొంగు బంగారమై పూజలు అందుకుంటున్నారు. చారిత్రిక నేపథ్యానికి నిలువుటద్దం మంగళం గ్రామం. ఇక్కడ అడుగడుగునా ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. మంగళం గ్రామంలో నివాసం ఉండే ప్రజలు భక్తి చింతనతో మెలుగుతూ అమ్మవారిని, శివయ్యను ఆరాధిస్తుంటారు. ప్రత్యేక దినాలలో పరమేశ్వరుడికి అభిషేకాలను నిర్వహిస్తూ..,స్వామి వారి కృపకు పాత్రులవుతుంటారు. అంతేకాకుండా ప్రతినెలా వచ్చే మాస శివరాత్రి పురస్కరించుకొని రుద్రాభిషేకం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇకపోతే ప్రతి సోమవారం అభిషేకంతో పాటు రుద్రాభిషేకాన్ని కూడా నిర్వహించి, స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరిచి, భక్తులకు శివయ్య దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు. ఇవన్నీ ఒక ఎత్తైతే ఏటా వచ్చే మహాశివరాత్రిని, మంగళం గ్రామ ప్రజలు ఏకమై వేడుకగా జరుపుకుంటారు. ఈ గ్రామానికి చుట్టుపక్కల నుంచి తరలి వచ్చే ప్రజలందరికీ ప్రత్యేక పర్వదినాన జంబుకేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు. ఈ విషయాన్ని ఇలా ఉంచితే..,ఈ ఏడాది మార్చి 8న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు మంగళం గ్రామంలో వెలసిన జంబుకేశ్వరాలయం ముస్తాబయింది. మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కరకంబాడి రోడ్డు ముఖ ద్వారం నుంచి అందమైన ముఖద్వారాలను ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అలాగే విద్యుత్ దీపాలతో నూతన కాంతులను తీసుకొచ్చారు. రంగురంగుల పుష్పాలతో శివాలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. మహాశివరాత్రి రోజున భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా క్యూలైన్లు కూడా ఏర్పాటు చేశారు. శివయ్య దర్శనార్థం ఆలయానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చనున్నారు. ఇందుకోసం మహాశివరాత్రి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జంబుకేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకలను జయప్రదం చేసేందుకు భక్తులు తమ వంతు సహాయ, సహకారాలు అందించి, శివయ్య కృపకు పాత్రులు కావాలని మంగళం గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు మండల పరిధిలోని జగమర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన చట్టాల పై అవగాహన కార్యక్రమంలో పలమనేరు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేస్తే వారికి బాల్య వివాహ చట్టం ద్వారా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టం తెచ్చి ఎంతో మేలు చేసిందన్నారు. అంటరానితనం నిర్మూలించడానికి ప్రభుత్వం ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తుందని అంటరానితనానికి పాల్పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రంగనాథ్, నవనీత, పాల్గొన్నారు.

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ బి. పుల్లయ్య పేర్కొన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా డి ఆర్ ఓ బి. పుల్లయ్య, జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, వివిధ శాఖల అధికారులకు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ స్థానిక సంస్థల ఆదాయం పెంచేలా ప్రణాళికలు

**- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్‌పర్సన్ డా. ఎస్.రత్నకుమారి**



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** అర్బన్ స్థానిక సంస్థలైన నగర పంచాయతీ, పుర, నగర పాలక సంస్థల ఆదాయం పెంచే మార్గాలపై తగిన ప్రణాళికలు తయారు చేయడానికి అవసరమైన స మగ్ర సమాచారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్పర్సన్ డా. ఎస్. రత్నకుమారి చెప్పా రు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జిల్లాలోని నగరపాలక సంస్థ, పుర పాలక సంఘాలు, నగర పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కే కృపారావు, ఎంపీఎన్ పద్మారావు, నగర కమిషనర్ డా. జె అరుణ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. అర్బన్ లోకల్ బాడీస్ లో ఆదాయ మార్గాలు ఎలా ఉన్నాయి? వస్తవంగా ఎంత ఆదాయం వస్తుంది? ప్రస్తుతం ఎంత శాతం వస్తుంది? లోటు ఎంత? మరింత ఆదాయం వచ్చేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో మెరుగైన నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఏలాంటి చర్యలు చేప ట్టాలి? ఇందుకు అవసరమైన నిధుల లభ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గ్రాం ట్ల పరిస్థితిపై సమీక్షించారు. అర్బన్ స్థానిక సంస్థలకు అదనపు ఆదాయాన్ని అందించేలా వలం టరీ డొనేషన్స్, కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామాలు ద్వారా ప్రా జెక్టులు చేపట్టే అంశాల పైనా చర్చించారు. అర్బన్ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసే దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవాలని అంశాలపై ఫైనాన్స్ కమిషన్ దృష్టిసారిస్తోందని చైర్ పర్సన్ వివరించారు. సమావేశంలో పలమనేరు, నగరి పురపాలక కమిషనర్లు రమణారెడ్డి, మంజునాథ్, ఎంఈ గోమతి, ఏసిపీ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. లోకేష్, వివిధ విభాగాల అధికారులు, కుప్పం పురపాలక అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు

**- 5న స్వర్ణ రథోత్సవం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం రాత్రి 7 గంటలకు జరుగనున్న శ్రీవారి గరుడ సేవలో అలంకరించేందుకు ఉదయం శ్రీ గోవిందరాజస్వామి ఆలయం నుండి ఆండాళ్ అమ్మవారి మాలలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గోదా కల్యాణయాత్ర పేరిట నిర్వహించిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యాత్ర శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైంది. ఆలయం నుండి ఎస్వీ గోసంరక్షణశాల, తాటితోపు, పెరుమాళ్లపల్లి మీదుగా అంబారీపై మాలల ఊరేగింపు శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలా టాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ నాలుగు మాడ వీధుల్లో ఊరే గింపుగా అంబారీపై మాలలు ఆలయానికి చేరుకున్నాయి. రాత్రి జరిగే శ్రీవారి గరుడ సేవలో ఈ మాలలను స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వా మి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, స్థానిక ఆలయాల డెప్యూటీ ఈవోలు వరలక్ష్మి, శాంతి పాల్గొ న్నారు.

**5న స్వర్ణ రథోత్సవం:** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన మంగళవారం స్వర్ణ రథోత్సవం వైభవంగా జరుగనుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు స్వర్ణ రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు గజవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.







# సీఎం జగన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**- రేణిగుంట తహశీల్దార్‌పైనా పోలీస్ కేసు**

**- జగనన్న పట్టా ఇచ్చి స్థలం చూపించకుండా మోసం చేశారని ఫిర్యాదు**

**తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా రేణిగుంట మండల తహసీల్దార్‌లపై ఎర్రగుట్ట గుడిసె వాసులు ఎస్పీ ఆఫీసులో క్రిమినల్ కేసులు పెట్టాలని ఫిర్యాదు చేశారు. ఈమేరకు రేణిగుంట మండలం, కరకంబాడి ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో 1200 మంది నిరుపేద బాధితులు పెద్ద సంఖ్యలో సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. అయితే ఎస్పీ లేకపోవడంతో అదనపు ఎస్పీలు విమల కుమారి, కులశేఖర్‌ని కలిసి, సీఎం జగన్‌పై, రేణిగుంట తహసిల్దార్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న విషయాలను వారు వివరిస్తూ, రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్న సందర్భంలో తిరు పతి జిల్లాలోని 3వేల మంది నిరుపేదలకు జగనన్న పట్టా ఇచ్చార న్నారు. పట్టా ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా, ఇంత వరకు స్థలం చూపించకుండా పేద ప్రజలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పేదవాడు ఏదైనా చిన్న తప్పు చేస్తే పోలీసులు వెంటనే కేసు నమోదు చేస్తారని, మరి రాష్ట్ర ముఖ్యమంత్రి, తహశీల్దార్‌లు రాష్ట్రంలోని పేద ప్రజలను మోసం చేస్తున్నందుకు వారిపై ఎందుకు కేసులు పెట్టరు అని ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కోరారు. ఇప్పటికైనా సీఎం, తహశీల్దార్‌లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని వారు కోరారు. దీనిపై అదనపు ఎస్పీ స్పందిస్తూ ఫిర్యాదుపై ఎస్పీ వచ్చాక చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేదలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసులు పెట్టేందుకు వచ్చిన 1200 మంది కుటుంబాలు, కమిటీ సభ్యులు కుమారి, అరుణ్, జ్యోతిష్, అమీర్జాన్, శివ, ప్రశాంత్, చంద్రమౌళి, సత్యశ్రీ, దీప, సంధ్య, నాగరాజు, మస్తాన్, ప్రకాష్, సుభాష్, నాగేంద్ర, రాధిక, సుజాత, మమత, పార్వతి, పవిత్ర, సుధా, గాయత్రి, శీను, కమల్ ఉన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే బియ్యపు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరించిన శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. వీరితో పాటు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా రేణిగుంట చెక్‌పోస్ట్ రమణ విలాస్ సర్కిల్ నుండి రేణిగుంట వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీ బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా కష్టసుఖాల్లో నాకు తోడుగా నిలిచిన రేణిగుంట ప్రజలకు పాదాభివందనం తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాతమ్మ, మండల అధ్యక్షుడు గంగారి రమేష్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ అస్సాం సాహెబ్, సర్పంచ్ నగేష్, వైస్ సర్పంచ్ ఇర్ఫాన్, పురుషోత్తం రెడ్డి, హైకోర్టు న్యాయవాది పేరూరు ముని రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాడవీధుల పవిత్రత కాపాడండి

**- గాంధీ విగ్రహానికి స్థాన చలనం చేయడం బాధాకరం**

**- తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దేవదేవుడు తిరుగాడే చతుర్మాడ వీధుల పవిత్రత కాపాడాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకదవర్గం ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు తన స్వగృహంలో సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. పార్వతీ పరమేశ్వరులు తిరుగాడే మాడవీధుల్లో రాజకీయ నేతల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. ఇలా చేయడం వలన శ్రీకాళహస్తి పవిత్రత దెబ్బతింటోందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు చతుర్మాడ వీధుల్లో దేవతల ఫ్లెక్సీలు తప్ప ఎలాంటి రాజకీయ పార్టీల నేతల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పురపాలక సంఘం కౌన్సిల్ లో తీర్మానం చేశామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నంత కాలం ఈ నియమం అమలు చేశారన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక పురపాలక కౌన్సిల్ తీర్మానం తుంగలో తొక్కి మాడవీధుల్లో ఎక్కడ పడితే అక్కడ రాజకీయ పార్టీల నేతల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ అయినా మాడవీధులు, ఆలయానికి వచ్చే మార్గంలో రాజకీయ పార్టీల నేతల ఫ్లెక్సీలు తొలగించాలన్నారు. ఈ ఫ్లెక్సీల విషయమై తాను పురపాలక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదన్నారు. ఫ్లెక్సీలు తొలగించడం తమ బాధ్యత కాదన్నట్లు పురపాలక సంఘం అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇక తేరువీధిలో బిక్షాల గాలిగోపురం సమీపంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భారత జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి స్థాన చలనం చేయడం బాధాకరమన్నారు. గాంధీజీ విగ్రహం ప్రస్తుతం ఎక్కడ ఉంచారో కూడా తెలియడం లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా లేని సమస్య ఇపుడు ఎందుకు వచ్చిందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ఉద్దేశ్యపూర్వకంగానే మహాత్ముని విగ్రహం తొలగించారన్నారు. గాంధీజీ విగ్రహం మొదట ఉన్న చోటనే పెట్టాలని ఆయన డిమాండు చేశారు. కలెక్టరు అనుమతి లేకుండా జాతిపిత విగ్రహానికి ఎలా స్థానం చలనం చేస్తారన్నారు. ఇంత జరిగినా పురపాలకశాఖ ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తీరు చూస్తుంటే శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో శివలింగం తొలగించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేటట్లు ఉన్నాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక శ్రీకాళహస్తిలో ముక్కంటికే రక్షణ లేకుండా పోయిందన్నారు. దేవుడికే రక్షణ లేనపుడు సామాన్య ప్రజలకు ఎలా రక్షణ ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో వైసీపీ నేతల విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## ఉద్యోగులకు భవిష్య నిధి అందజేత..



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ ఉద్యోగులకు సంబంధించి భవిష్యనిధి (పీఎఫ్) సొమ్ములను సంబంధిత ఉద్యోగులకు సోమవారం అందించారు. నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్.అముద, కమిషనర్ డా. జె.అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్‌లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు, మృతిచెందిన ఉద్యోగులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులకు పీఎఫ్ నిధులకు సంబంధించిన డీడీలను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ నిధులను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని కోరారు. నగరపాలక సంస్థకు సంబంధించి ఉద్యోగుల పీఎఫ్ నిధులు యాక్సిస్ బ్యాంకులో ఏడాదిగా ఉండిపోయాయి. ఈ విషయమై కమిషనర్ డా. జె అరుణ ప్రత్యేక చొరవ తీసుకొని బ్యాంకు అధికారులతో మాట్లాడి 297 మందికి సంబంధించి రూ. 1.72కోట్ల నిధులను వెనక్కి రప్పించారు. ఈ నిధులను ఉద్యోగుల నూతన ఖాతాల్లోకి జమ చేయించారు. వీరిలో 192 మంది పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు, మృతి చెందిన వారికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు పిఎఫ్ నిధులను డీడీ రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షర్మిల ప్యారీ, ఎంఈ గోమతి, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ విభాగం కోదండన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ భద్రతా వారోత్సవాలు



**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** పారిశ్రామిక కార్మికుల భద్రత ప్రాముఖ్యతను గుర్తిస్తూ, శ్రీసిటీలో సోమవారం 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు ఉత్సవాలు జరుపుకున్నారు. ఇందులో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల సిబ్బందితో పాటు సమీప పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక బిజినెస్ సెంటర్‌లో వద్ద శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ భద్రతా జెండాను ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని స్థాయిలలో భద్రతా నిబంధనలు విధిగా పాటించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలని సూచించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ జాతీయ భద్రతా దినోత్సవం నాడు, ఈ ప్రాంతంలో భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి, సున్నా-ప్రమాద రేటును సాధించడానికి, రోడ్లు, పని ప్రదేశాలు,ఇతర బహిరంగ ప్రదేశాల్లో భద్రతకు విస్తృత ప్రచారం చేసేందుకు అందరూ ప్రతిజ్ఞ బూనాలని పిలుపునిచ్చారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో చిన్మయా విద్యాలయ, అకార్డ్ స్కూల్, ఇరుగుళం, మాదనపాలెం జడ్పి హైస్కూళ్ల విద్యార్థులు, ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (ప్రాజెక్ట్స్) శేఖర్, సెక్యూరిటీ హెడ్ రమేష్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీసిటీ సేఫ్టీ మేనేజర్ కె.నరేంద్రబాబు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేయండి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయకొండ నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నట్టు చౌడేపల్లి వైకాపా అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి పర్యటన సందర్భంగా నేడు మండల పరిషత్ కార్యాలయం నందు కార్యకర్తలు, అధికారులు, సర్పంచ్ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవలంబించాల్సిన షెడ్యూల్ వివరాలను తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి పర్యటనలో బోయకొండలో సోలార్ ప్లాంటు, చిత్తూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వారి చుడా పార్కును ప్రారంబించనున్నట్లు ఆయన తెల్పిరు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల రామ్మూర్తి జడ్పిటిసి సభ్యులు దామోదయాజు మండల సచివాల కన్వీనర్ రుక్మిణమ్మ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచ్ భరత్ వరుణ్, వాణిజ్య విభాగాల సంయుక్త కార్యదర్శి గ్రంధం మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపాయి బరోసా సరుకులు పంపిణీ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోనీ గోవింద రావుపల్లి పంచాయతీ మాధవగిరి గ్రామంలో నివాసం ఉంటున్న సిద్ధయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని రష్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పరామర్శించి సిపాయి భరోసా కింద 42 రకాల నిత్యవసర వస్తువులు అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. అనంతరం ఆ గ్రామంలోని టిడిపి కార్యకర్తలు దాదాపు 50 మందికి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే దళితులు ఆనందంగా ఉన్నారని , నియోజకవర్గంలో మదన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై టిడిపి నుంచి వైసీపీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలోనీ బడుగు బలహీన వర్గాల వారు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని,గత ప్రభుత్వాల వల్ల బడుగులకు న్యాయం జరగలేదని, రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో జగనన్నను, నియోజకవర్గంలో మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కోవాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటాద్రి, డాక్టర్ దాము, పాస్టర్ దేవి ప్రసాద్, భాస్కర్, జగదీష్, దాము, మూర్తి, భాస్కర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేళ ... మహిళా ఎస్పీకి బదిలీ బహుమానమా?

- సిఐటియు సూటి ప్రశ్న



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** మరో నాలుగు రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న వేళ నీతి, నిజాయితీ కలిగిన మహిళా ఎస్పీ మల్లికాగార్గ్‌కు బదిలీని బహుమానంగా ఇచ్చిన వైసిపి తీరు అభ్యంతరకరమైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.తాము చెప్పినదానికి తలూప లేదని, తమ మాటకు విలువ ఇవ్వ లేదని, నేరస్తులైనా వైసిపి నేరస్తులకు ప్రత్యేకత ఉందని ... వారి పట్ల కూడా కఠినంగా వ్యవహరించడమా? అన్న తీరున వైసిపి నాయకులు వ్యవహరించారని తిరుపతి జిల్లాలోని ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా మహిళా ఎస్పీ మల్లికా గార్గ్ ను బదిలీ చేయమని ఒత్తిడి తేవటం దారుణమని, మహిళల పట్ల వైసిపి కున్న గౌరవం ఏ పాటిదో దీన్ని బట్టి అర్థమవుతుందని కందారపు మురళి ఆ ప్రకటనలో ఎద్దేవా చేశారు.ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన పలు ఘటనలలో మహిళా ఎస్పీ ముక్కుసూటిగా వ్యవహరించిందని, తనా ... మనా తేడా లేకుండా కేసులు కట్టిందని అధికార పార్టీ వారిని సైతం పట్టించుకోకుండా నేరాన్ని బట్టి వ్యవహరించినందుకు ఆమెకు బదిలీని నజరాగా అధికార పార్టీ కట్టబెట్టటం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి మూడు వారాలకే ఓ మహిళా ఐపీఎస్ అధికారిని బదిలీ చేయడం ద్వారా తన బలహీనతను మరోమారు చాటు కున్నారని, అధికార పార్టీ అక్రమాలకు అడ్డుగా తయారవు తుందన్న కారణంతో ప్రభుత్వం బదిలీ చేసిందన్నారు. ముఖ్యమంత్రి వ్యవహార శైలి అప్రజాస్వామిక తీరుకు పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. ఈ వైఖరిని గత నాలుగున్న రేళ్లుగా వైసీపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న దని ఎన్నికల ముందు కూడా ఏ మాత్రం మార్పు లేదని అన్నారు. దీన్నిబట్టి రానున్న ఎన్నికలు ఏ రకంగా జరుగుతాయో చెప్పకనే అర్థమవుతుందని తన తాబేదార్లతో ఎన్నికలను తొత్తడం చేయాలన్న కుట్ర దీని వెనక బహిర్గతం అవుతుందని కందారపు మురళి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

### - మేయర్ ఎస్. అముద అధ్యక్షతన కమిటీ ఏర్పాటు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ ఎస్. అముద అధికారులను ఆదేశించారు. నగరంలో తాగునీటి సమస్యలను ఎదుర్కోవడానికి మేయర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తూ కమిషనర్ డా. జె.అరుణ ఉత్తర్వులు జారీ చేశారు. మేయర్ ఎస్. అముద అధ్యక్షులుగా, మెంబర్ కన్వీనర్‌గా ఎంఈ గోమతి, సభ్యులుగా డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు షర్మిల ప్యారీ, జ్ఞాన జగదీష్, నవీన్ కుమార్‌లను నియమించారు. కమిటీ సమావేశం సోమవారం జరిగింది. మేయర్, కమిషనర్ డా. జెఅరుణ, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, ఎంఈ గోమతి, కమిటీ సభ్యులు, కార్పొరేటర్ షర్మిల ప్యారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరపాలక పరిధిలో తాగునీటి సమస్య నెలకొన్న 11 వార్డుల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త బోర్ల తవ్వకం, మెరుగైన నీటి సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని, ఎన్టీఆర్ జలాశయం నుంచి సరఫరాను పర్యవేక్షించాలని, లీకేజీ లేకుండా చూడాలని, కొండపై నివసించే వారికోసం సింథటిక్ ట్యాంకులను ఏర్పాటు చేసే అంశంపై పరిశీలించాలన్నారు. తాగునీటి సరఫరాకి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే సత్వరం పరిష్కరించడానికి కమిటీ చర్యలు తీసుకుంటుందని మేయర్ తెలిపారు. సమావేశంలో డీఈ వెంకట ప్రసాద్, ఏఈలు పాల్గొన్నారు.



## దళితుల భూ సమస్యలు పరిష్కరించాలి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రూరల్ మండలం, రేణిగుంట మండలంలో ఉన్నటువంటి దళిత గిరిజనుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి మురళి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీకాళహస్తి రూరల్ మండలంలో ఉన్నటువంటి రామా పురం రెవిన్యూలో 19 91 సంవత్సరంలో నిరుపేద దళితులు తొండమనాడు ఎగువ వీధి అమ్మపాలెం పుల్లారెడ్డి కండిగ తదితర గ్రామాల వారికి కమ్యూనిస్టు పార్టీ భూ పోరాటం ద్వారా ప్రభుత్వం సాగు భూమి పట్టాలు మంజూరు చేసారని అప్పటినుండి ఈనాటి వరకు దళితులు వర్షాధార పంటల పెట్టుకుని జీవనం గడుపుతున్నారని అలాంటి భూమిని ప్రభుత్వ రికార్డులలో వన్ బి లబ్ధిదారులకు రావడంలేదని మండిపడ్డారు. భగత్ సింగ్ కాలనీలో కుటుంబాల వారు నివాసం ఉంటున్నటువంటి కాలనీలో తాగడానికి నీళ్లు లేక నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని రెండు కిలోమీటర్లు పోతే కానీ తాగడానికి నీళ్లు దొరకటం లేదని ఎన్నో సార్లు అధికారులకు కార్యాలయాలకు కాళ్లు అరిగేలా తిరిగిన తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వతంగా తాగునీరు అందించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యాలన్నీ విమ ర్శించారు. వాగేడు రెవిన్యూలో సర్వేనెంబర్ 1/1. 1/2 లలో సుమారు 96 ఎకరాల ప్రభుత్వ భూమిని దళితులు 56 కుటుంబాల వారు 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూములకు ఎందుకు పట్టాలు మంజూరు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రేణిగుంట మండలం శ్రీనివాసపురం బీసీ కాలనీ ఆంజనేయపురం కాలనీ వాసుల హైవే రోడ్డు కు పోయినటువంటి ఇండ్లకు ఖాళీ స్థలాలకు సర్వే చేసి పూర్తిస్థా యిలో ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి అన్నారు అనంతరం ఆర్డీఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఎం శివకుమార్, జై తులసి రాజన్, వైయస్ మనీ, మోహన్ రెడ్డి, పి గురవయ్య, మురళి, రాజయ్య, వినాయక, లతమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రధాని జన ఔషధి కేంద్రాల్లో మందులు కొనుగోలు చేయండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాల్లో మందులు కొనుగోలు చేయలని బీజేపీ స్టేట్ ఎలక్షన్ కమిటీ సభ్యులు కొల్లా చిట్టిబాబు తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక గాంధీ రోడ్‌లోని సిడిసిఎంఎస్ భవనంలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాన్ని ఆ సంస్థ చైర్‌పర్సన్ నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్టిబాబు కొల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ 2016లో గతంలో ఉన్న జనరిక్ కేంద్రాలను మార్పు చేసి ప్రధానమంత్రి జన ఔషధీ పరియోజన కేంద్రాలను దేశవ్యాప్తంగా ప్రారంభించారని, ఈ జన ఔషధీ కేంద్రాలలో ఇతర ప్రైవేట్ మెడికల్ షాపులు కంటే 25 నుండి 50 వరకు తగ్గించిన ధరలతో ఔషధాలు లభిస్తుంది. నాణ్యతలో ఎలాంటి మార్పు ఉండదని. బ్రాండెడ్ కంపెనీల ఔషధాలు విక్రయం చేస్తారన్నారు, పేద ప్రజలకు మేలు చేకూర్చే పథకం అని అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించడమే బిజెపి ప్రభుత్వ ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ కె. వనజ, డిప్యూటీ కమిషనర్, మేనేజర్ జనార్ధన్ నాయుడు, బిజెపి నాయకులు రామభద్ర, బ్రహ్మానంద రెడ్డి, తోట పాలెం వెంకటేష్, కరుణాకర్ సిద్దు, జయచంద్ర, విహెచ్ వేలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నారి శక్తివంధన్ వాక్ రన్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో మహిళ సంక్షేమానికై చేసిన అభివృద్ధి హర్షిస్తూ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాలమేరకు మహిళా మోర్చా అధ్యక్షులు సోము వేదవతి రాయల్ ఆధ్వర్యంలో సోమవారం నారి శక్తి వంధన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మ వీరపనేని హాజరై నారి శక్తివంధన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బాలాజీ కాలనీ జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి గాంధీ రోడ్డు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, ప్రశాంతి, రాజు, శైలజ, కవిత, జనార్ధన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, కొండేటి ప్రేమ, టి.సుబ్రహ్మణ్యంరెడ్డి, డాక్టర్ శ్రీహరి రావు, సవిత పాల్గొన్నారు.

# శివరాత్రి గోడపత్రికల ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రేణిగుంట మండలం వెదర్లచెరువు గ్రామంలో వెలసిన శ్రీ ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవాల గోడ పత్రికలను ఆలయ కమిటీ సభ్యుడు గుండాల గోపీనాథ్ ఆవిష్కరించారు. 8, 9వ తేదీల్లో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయంలో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ స్వామి, సురేష్ స్వామి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రభాకర్ నాయుడు, నందు, కేఎన్ రాజా, పొన్నాల జెజిరెడ్డి పాల్గొన్నారు.

# డాక్టర్ పి.శరత్ చంద్రకు నేపాల్ ఆహ్వానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 6,7,8 వ తేదీల్లో నేపాల్‌లోని కాట్మండు నగరంలో పశుపతి నాథ్ ఆలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలలో భరతనాట్య ప్రదర్శనకు గాను తిరుపతికి చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారులు డాక్టర్ పి. శరత్ చంద్రకు పసుపతినాథ్ దేవస్థానం నుండి ఆహ్వానం అందింది. ఈ మేరకు వారు 6వ తేదీ ఢిల్లీ నుంచి కాట్మండు బయలుదేరుతునట్లు శరత్ చంద్ర తెలిపారు. దేశ విదేశాల్లో భారతీయ కలలను ప్రదర్శిస్తూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయ, ప్రాచీన కళలను వాటి విశిష్టతను ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క గొప్పతనాన్ని తన వంతు భాగంగా తన నృత్యంతో తెలియచేయడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నట్లు శరత్ చంద్ర తెలిపారు. ఈ అవకాశం కల్పించిన టువంటి పశుపతి క్షేత్ర వికాస్ కొష్ ,పశుపతి డెవలప్మెంట్ ,శివరాత్రి వ్యవస్తాపం సమితికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** చెరుకు రవాణా చేసే ఎద్దుల బండిని ద్విచక్ర వాహనంతో ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి సి.కె .పురం గ్రామం వద్ద చోటు చేసుకున్నది. పోలీసులు కథనం మేరకు ఆదివారం రాత్రి వెదురుకుప్పం మండలం తాళ్లబైలు గ్రామానికి చెందిన బలరాం రెడ్డి కుమారుడు కేశవరెడ్డి (35) అతని స్నేహితుడు హరి పూతలపట్టు వద్ద వేము కాలేజీలో టెట్ పరీక్షలకు హాజరై తిరుగు ప్రయాణంలో మండలంలోని సి.కే.పురం గ్రామం చిత్తూర్ పుత్తూరు జాతీయ రహదారి వద్ద చెరుకు రవాణా చేసే ఎద్దులు బండిని ఢీకొట్టడం తో కేశవరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. హరి తీవ్రంగా గాయపడడంతో 108 వాహనం ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై కులాయప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. సోమవారం తిరుపతి పార్లమెంట్, వెంకటగిరి అసెంబ్లీ పరిధిలోని బాలాయపల్లి మండలం జరిగిన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సూచనల మేరకు, పేదల సంక్షేమం కోసం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ అందే కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద 100 మంది లబ్ధిదారులకు 7500 విలువైనటువంటి గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్, పైపు, లైటర్ అన్నీ కూడా ఉచితంగా పంపిణీ చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు, మండల అధ్యక్షుడు మురళి, భారత్ గ్యాస్ యాజమాన్యం సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# జయహో బీసీ సభ జయప్రదం చేయండి

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**
**డా.గుమ్మడిపూడి దశరధాచారి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ చైర్మన్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరధాచారి ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీసీ నాయ కులు సమావేశంలో దశరాధాచారి మాట్లా డుతూ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మంగళగిరి నియోజక వర్గంలో నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో జయహో బిసి సభను ఏర్పాటు చేశ్యారని, ఈ బహిరంగసభను పట్టణ, పార్లమెంట్, రాష్ట్ర అనుబంధ సంఘ విభాగాలు సాధికార కమిటీలు 139 కులాలు 56 శాతం వారు కచ్చితంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని, ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బిసిల ఓట్లతో ఒక్క అవకాశం అని గద్దెనెక్కి బీసీల వెన్నుపోటుదారుడుగా మారి బిసిల పైనే అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపిన ద్రోహి అని దశాధాచారి పత్రికా ముఖంగా ఎద్దేవ చేశారు అదేవిధంగా రాబోవు ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని, అదేవిధంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలు పొందించుకోవాలని బీసీ నాయకులకు దశరధాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డా.ఎం.ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి,గాండ్ల తెలికుల సాధికార సమితి కన్నావరం హరిబాబు, రాష్ట్ర సాంస్కృతి విభాగ కార్యనిర్వహక కార్యదర్శి నేమళ్లురు బుజ్జి, గోవిందయ్య, రామచంద్రయ్య, కాళప్ప రెడ్డి, భాస్కర్ గౌడ్, మురుగ, ఆర్ముగం, ప్రతాప్, కుమార్, భాస్కర్ గౌడ్, బయ్యా రెడ్డి,సతీష్, మురళి, మణికంఠ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశం

**- రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం కేటాయింపు**
**- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం – 2009 సెక్షన్ (1)(సి)ను అనుసరించి 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఫోటో తరగతిలో ఉచిత ప్రవేశాల అమలకు పాఠశాల విద్యాశాఖ నిర్ణయించిందని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ వెల్లడించారు. కలెక్టరేట్లో సోమవారం డీఈవో డాక్టర్ వి శేఖర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్ని ఎడిట్ పాఠశాలలో 25% సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో అనాధ పిల్లలు హెచ్ఐవి బాధితుల పిల్లలు దివ్యాంగుల కోసం 5 శాతం ఎస్సీలకు 10 శాతం ఎస్టీలకు 4 శాతం బలహీన వర్గాలకు బిసి మైనార్టీ ఓసికి చెందిన పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాలకు చెందిన పేద పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానంగా ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశాల కోసం 02 ఏప్రిల్ 2018 నుండి మార్చి 2019 మధ్యలో జన్మించినవారు అర్హత వయసుగా నిర్ణయించడం జరిగింది అన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బలహీనవర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ. 1,20,000 గాను పట్టణ ప్రాంతంలో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ.1,40, 000గాను ప్రాతిపదికగా తీసుకొని వారి కుటుంబాల పిల్లలను అర్హులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 1వ తరగతి ప్రవేశంకు దరఖాస్తు నమోదు చేయుట కోసం వారివారి గ్రామాల వార్డుల సమీప సచివాలయం కేంద్రాలు మండల పరిధిలోని మండల విద్యాశాఖ అధికారిని నుండి ఆన్లైన్ నందు పాఠశాల విద్యాశాఖ వారి వెబ్సైట్ %www. cse.ap.gov.in% నందు ఆసక్తి గల తల్లిదండ్రులు 2024- 2025 విద్యా సంవత్సరం నందు ఒకటవ తరగతి ప్రవేశం కొరకు విద్యాశాఖకు చెందిన పై పోర్టల్ నందుః నేటి నుండి మార్చి 25 వరకు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ తెలియజేశారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని తల్లిదండ్రులందరు. వినియోగించు కోవాలని కోరారు. పూర్తి సమా చారానికి సంబంధిత ఉప విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించాలని సాంకేతిక సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ (14417) ను సంప్రదించాలని తెలియజేశారు.

# ధర్మశాస్త్రంలోని దండనీతి వ్యవస్థపై జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం చెలికాని అన్నారావు నూతన సభ భవనంలో సోమవారం ధర్మశాస్త్రంలోని దండనీతివ్యవస్థ అనే అంశం పై రెండు రోజులు పాటు జాతీయ సదస్సును శ్రీజగన్నాథ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు జయ కృష్ణ మిశ్రా, విశ్వవిద్యాలయం వివిధ సంకాయ డీన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీజగన్నాథ సంస్కృత విశ్వవిద్యాలయం ధర్మశాస్త్ర విభాగం ఆచార్యులు జయకృష్ణ మిశ్ర విచ్చేసి ధర్మశాస్త్రంలో దండనీతి వ్యవస్థ అనేటువంటిది ఏ విధంగా వర్ణించారో అనే అంశాన్ని తెలియజేశారు. మానవుని సన్మార్గంలో నడిపించాలి అంటే భక్తి లేదా భయం అనేటువంటి రెండు ఉండాలి. వాటిలో భయాన్ని కలిగించి తద్వారా సన్మార్గంలో నడిపించడానికి ఉపయోగించేటువంటిదే ఈ దండ నీతి వ్యవస్థ అని అన్నారు. మనుస్మృతి మొదలైన స్మృతి గ్రంథాలలో ఎవరికి ఎటువంటి దండనం ఇవ్వాలి? తప్పుగా వ్యవహారించడం వల్ల ఎటువంటి దుష్పరిణామాలు ఉంటాయనే అంశం పైన వివరించారు. స్కూల్ ఆఫ్ దర్శనాస్ డీన్ ప్రొ.వి. విష్ణుభట్టాచార్యులు మాట్లాడుతూ దండ నీతి వ్యవస్థ దాని పరిణామాలు అనే అంశాన్ని వివరించారు. స్కూల్ ఆఫ్ సాహిత్య సంస్కృతి డీన్ ప్రొఫెసర్ సి.లలితా రాణి దండనీతి వ్యవస్థ, దండనీతి వ్యవస్థ ద్వారా వచ్చే సదాచారం అనే అంశాన్ని తెలియజేశారు. స్కూల్ ఆఫ్ వేదవేదాంగ డీన్ ప్రొఫెసర్ ఉన్నికృష్ణన్ నంబియాదిరి దండనీతి వలన వచ్చేటువంటి లాభాలు ఏమిటి అనే అంశాన్ని వివరించారు. ఎడ్యుకేషన్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ ఎన్.లత మాట్లాడుతూ దండనీతి దాని ఆవశ్యకత అనే అంశాన్ని వివరించడం జరిగింది. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ సి. దక్షిణామూర్తి శర్మ దండనీతి వ్యవస్థ దాని మహాత్మ్యం అనే అంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి సంయోజకులుగా ధర్మశాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ సుధాంశు శేఖర్ మహాపాత్ర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ధర్మశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ చైతన్యకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర సోమవారం వైభవంగా జరిగింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి గరుడ సేవను పురస్కరించుకుని ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టీటీడీ స్థానిక ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం నుంచి గరుడ సేవనాడు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరిం చేందుకు ఊరేగింపుగా తీసుకెళు తున్నట్టు తెలిపారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ముందుగా శ్రీవారి లక్ష్మీకాసులహారం తిరుమల ఆలయ పేష్కర్ శ్రీ శ్రీహరి తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనానికి తీసుకొచ్చారు. ఈ లక్ష్మీహారం శోభాయాత్ర తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి ప్రారంభమై శ్రీ కోదండరామాలయం, రామచంద్ర పుష్కరిణి, మహతి ఆడిటోరియం మీదుగా శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భజనలు, కోలాటాలతో కోలాహలంగా యాత్రసాగింది. భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, విజివో బాలిరెడ్డి, సూపరింటెండెంట్ చెంగల్ రాయలు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి ఎస్పీ బదిలీ అప్రజాస్వామికం..!

- దొంగ ఓట్ల కోసమే ఎస్పీని బదిలీ చేశారా
- ఎస్పి బదిలీపై బగ్గుమన్న టీడీపి, జనసేన పార్టీలు
- రాజకీయ ఒత్తిళ్లతోనే నిజాయితీ గల ఎస్పీని బదిలీ
- ఎస్పీ బదిలీ ని రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే నిరసన
- అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్ తరలింపు ఆపై విడుదల



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో నీతి, నిజాయితీగా ముక్కు సూటిగా విధులు నిర్వహించే ఒక మహిళా ఎస్పీని రాజకీయ వత్తిళ్లు కోసమే.. దొంగ ఓట్ల కోసమే, అక్రమంగా బదిలీ చేశారంటూ తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆందోళనకు దిగారు. తిరుపతి ఎన్టీఆర్ కూడలి వద్ద ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, నిజాయితీగల పోలీసు అధికారులను ఎన్నికల విధులకు కేటాయించాలని, తిరుపతి ఎస్పీ బదిలీని వెంటనే రద్దు చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ రోడ్డుపై బైఠాయించి ఆందోళన దిగారు. ఆమెకు మద్దతుగా టిడిపి నాయకులు, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డులను చేతపట్టి ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం దోపిడి రాజ్యం, దొంగ ఓట్ల కోసమేనా ఈ బదిలీ, వైయస్సార్ పార్టీ దౌర్జన్యం కోసమేనా ఈ బదిలీ, ఎస్పీ బదిలీని వెంటనే ఆపాలి అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్పీకి మద్దతుగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో ప్రధాన కూడలి ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అనుమతి లేకుండా రోడ్డుపై ఆందోళన చేయకూడదంటూ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో పోలీసులు సర్ది చెబుతూ అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు .ఒక దశలో తనకు ఆరోగ్యం బాలేదని నేనే వస్తాను అని చెప్పిన పోలీసులు వినలేదు. సుగుణమ్మ తో పాటు టిడిపి,జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి, వెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం స్టేషన్ బెయిలుపై వారిని విడుదల చేశారు. ఈ ఆందోళనలో టిడిపి నాయకులు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, బుల్లెట్ రమణ, ఊక విజయ్‌కుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, చినబాబు, మహేష్ యాదవ్, జనసేన నాయకులు రాజారెడ్డి, కొండరాజ మోహన్ తదితరులు ఉన్నారు.

**ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసుకునేందుకే ఎస్పీని బదిలీ...**

మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. గత ఎంపీ ఎలక్షన్లో తిరుపతిలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లను వేసుకొని గెలిచారని అన్నారు. ఈసారి కూడా అదే తరహాలో గెలిచేందుకు అధి కారక పార్టీ కుయుక్తులు చేస్తోందని ఆరోపించారు. వచ్చి ఎన్నికలలో దొంగ ఓట్లు వేసుకునేందుకే రాజకీయ భక్తులతో ఎస్పీని బదిలీ చేశారని ఇది అప్ ప్రజాస్వామ్యం అన్నారు. ఒక నిజాయితీ గల మహిళ ఎస్పీ ఇక్కడ ఉంటే రానున్న ఎన్నికలలో దొంగ ఓట్లు గుద్దుకోవడానికి అవకాశం ఉండదని, తామ చేసే దౌర్జన్యాలు సాగవని,అధికార పార్టీ నాయకులే రాజకీయ వత్తిళ్లుతో ఎస్పీని బదిలీ చేశారంటూ ఆరోపించారు. ఒక నిజాయితీగల ఎస్పీ తిరుపతికి వచ్చిందని తాము ఎంతో సంతోషించామన్నారు. అయితే ఆమెను బదిలీ చేయడంతో వచ్చే ఎన్నికలలో మాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ దౌర్జన్యాలకు ఎక్కడ అడ్డుకుంటారో అని భావించి ఎస్పీని అక్రమంగా బదిలీ చేయడం సిగ్గు సిగ్గు అన్నారు. వచ్చే ఎన్నికలు ప్రజాస్వామ్యంగా జరగాలంటే తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించాలని, నిజాయితీగల ఎస్పీ అధికారిని బదిలీ కాకుండా నిలుపుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.







## వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర సోమవారం వైభవంగా జరిగింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి గరుడ సేవను పురస్కరించుకుని ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టీటీడీ స్థానిక ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం నుంచి గరుడసేవనాడు శ్రీ కల్యాణ వేంకటేశ్వంస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఊరేగింపుగా తీసుకెళుతున్నట్టు తెలిపారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ముందుగా శ్రీవారి లక్ష్మీకాసులహారం తిరుమల ఆలయ పేష్కర్ శ్రీ శ్రీహరి తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనానికి తీసుకొచ్చారు. ఈ లక్ష్మీహారం శోభాయాత్ర తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి ప్రారంభమై శ్రీ కోదండరామాలయం, రామచంద్ర పుష్కరిణి, మహతి ఆడిటోరియం మీదుగా శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భజనలు, కోలాటాలతో కోలాహలంగా యాత్రసాగింది. భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, విజివో బాలిరెడ్డి, సూపరింటెండెంట్ చెంగల్ రాయలు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## కార్పెంటర్స్ ఎస్టేట్‌కు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తాం

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జగనన్న కార్పెంటర్స్ ఎస్టేట్ లో సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా చిత్తూరు తిరుపతి బైపాస్ రోడ్‌లో కార్పెంటర్లకు మూడు ఎకరాల్లో కేటాయించిన జగనన్న కార్పెంటర్స్ ఎస్టేట్ కు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పెంటర్లకు కేటాయించిన ఈ స్థలంలో వర్క్ షాపులు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని ఈ ఎస్టేట్ లో సౌకర్యాల ఏర్పాట్లుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్ రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర పాల ఏకిరీ కార్పొరేషన్ చైర్మన్ కుమార రాజా,ఏపిఎస్ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కుమారేషన్ ప్రజా ప్రతినిధులు తదితరులు, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# వైసిపి తప్పు బయటపడుతుందని ఎస్పీ బదిలీ

## తులసి వనంలో గంజాయి వనంలో వైసీపీ నేతలు ...బిజెపి ఆరోపణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...గంజాయి స్మగ్లింగ్ లో స్థానిక ప్రజా ప్రతినిధి హస్తం ఉండడంతో ఎస్పీ విచారణలో బయటపడడంతో ఎక్కడ అరెస్ట్ చేస్తారని భయంతోనే జిల్లా ఎస్పీ మలిక కర్గ్ ను బదిలీ చేశారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు ఆరోపణ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిజాయితీగా పని చేసినందుకే వైసీపీ ప్రభుత్వం బదిలీతో బహుమానం ఒక మహిళ ఎస్పీకి అందించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే వైసీపీ మాట విని ఓ ఐఏఎస్ సస్పెండ్ అయ్యారన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కోర్టుకు తిరిగే ముఖ్యమంత్రి ఉంటే రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బెయిల్ పైన ముఖ్యమంత్రి పరిపాలన నేడు రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనకు ఉదాహరణ అన్నారు. తిరుపతిలో జరిగే ఆరాచకాలకు కర్మ కర్త క్రియ అధికార పక్ష నాయకులే అని స్పష్టం చేశారు. మరో పక్క స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గతంలో సైకిల్ ఎక్కి గంజాయి పై యువతకు అవగాహన కల్పించేందుకు కలియతిరిగి కేవలం పబ్లిక్ సిటీకి మాత్రమే చేసుకున్నారని విమర్శించారు. నేడు తిరుపతిలో యువత ఎక్కడ చూసినా మత్తుకు గంజాయికి బానిసలై పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణం ఉన్న నగరం ని గంజాయి వనంగా మార్చేశారని మండిపడ్డారు. రాచరిక పాలన తలపించేలాగా వైసిపి నాయకులు వ్యవహార శైలు ఇప్పటికే నగరంలోని ప్రజలు చి కొడుతున్నారని అన్నారు. బదిలీ చేసిన జిల్లా ఎస్పీని వెంటనే తిరిగి తిరుపతికి బదిలీ చేయాలని కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర హైకోర్టుకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వరప్రసాద్, జీవన్, భాస్కర్, అజయ్ కుమార్ శేఖర్, నాదముని తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఆటలు సాగవని ఎస్పీ మార్పు

## ఎస్పీ మల్లికా గార్గ్ బదిలీ రద్దు చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...జిల్లాకు కొత్త ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మల్లికా గర్గ్ మూడు వారాలు కూడా పూర్తి కాకముందే ఆమెను అధికార పార్టీ నేతలు ఒత్తిడితో బదిలీ చేశారని, వెంటనే మల్లికా గార్గ్ బదిలీ రద్దు చేయాలని టిడిపి, జనసేన నేతలు డి మాండ్ చేశారు. ఎస్పీని బదిలీని రద్దు చేయాలని కోరుతూ సోమవారం టౌన్ క్లబ్ కూడలిలో టిడిపి జన సేన నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి తిరుపతి నియోజిక వర్గ ఇంచార్జీ మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ తిరుపతిలో వైసిపి చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలు, ఆగడాలు ఎక్కడ బయటపడతాయని నిజాయితీ గల ఎస్పి బదిలీ చేశారన్నారు. వీళ్ళు చేస్తున్న అరాచకాలు ఆటలు సాగవని 20 రోజులకు ముందు వచ్చిన ఎస్పీను మార్చేశారన్నారు. నియోజకవర్గంలో విచ్చల విడిగా దొంగ ఓట్లు నమోదు చేయడం పట్ల ఆ బండారం ఎక్కడ బయట పడుతుం దోనని అధికార పార్టీ నాయకులు ఎస్పిని మర్పించే సారాన్నారు. వెంటనే ప్రభుత్వం ఎస్పి మల్లికా గార్గ్ బదిలీని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి జనసేన నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించి కొంతసేపటి తర్వాత విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వూకా విజయ్ కుమార్, వట్టిగుంట శంకర్ నారాయణ, బుల్లెట్ రమణ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, బాలసుబ్రమణ్యం, శాంతమ్మ, కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆర్ శ్రీనివాసులు, మునిశేఖర్ రాయల్, రుద్రకోటి సదాశివం, కరటి చంద్ర, ఆనంద్ గౌడ్, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, కొండా రాజమోహన్, దినేష్ జై, రాజేష్ ఆచారి, కిషోర్, రమేష్ నాయుడు, హేమంత్, పురుషోత్తం, ఆది, నవీన్, లిఖిత్, పవన్, కౌషిక్, బాలు ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# తేదేపా నాయకుడు డ్రైనేజీ ఆక్రమణ

## పట్టించుకోని పంచాయతి అధికారులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని చారాల గ్రామపంచాయతీ నందు 1996-97 లో ప్రభుత్వ నిధులతో చారాల యస్సి కాలనీ నందు ప్ర ధాన వీధిలో తోటి రామకృష్ణ ఇంటి వెనక నుండి పలమనేరు-చౌడేపల్లి ప్రధాన రహదారి వరకు వీధికి ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించారు. ఐతే ప్రస్తుతం వర్షాభావం వలన పూర్తిగా పూడిపోయినది. ఇదే అదునుగా భావించిన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడు డ్రైనేజీ కాలువలను పూర్తిగా ద్వంసం చేసి వాటిపైన ఇంటి ప్రహరీ నిర్మాణాలు చేసియున్నారు. అప్పటి నుండి గ్రామస్తులు ఎందరో పంచాయతీ అధికారులకు పిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేవు. తర్వాత స్పందన కార్యక్రమంలో ఒక స్వచ్ఛంద సేవా నిర్వాహకుడు పిర్యాదు చేయగా స్పందనలో సైతం పరిష్కారం కాలేదు. ఐతే ఈ విషయం పైన సదరు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మంగళ గిరి వారికి పిర్యాదు చేయగా అక్టోబర్ నెలలో ఉత్తర్వులు వస్తే పంచాయతీ అధికారులు రెవిన్యూ అధికారుల పైన ,రెవిన్యూ అధికారులు పంచాయతీ అధికారుల పైన చెప్పుకుంటున్నారే గాని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. సంబందిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# విద్యార్థులు అపరిచితుల ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వన్ టౌన్ సిఐ విశ్వనాథ రెడ్డి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు అపరిచితుల ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వన్ టౌన్ సిఐ విశ్వనాథ రెడ్డి తెలిపారు. సోమవారం విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ క్రైమ్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ వర్క్ షాప్‌ను వన్ టౌన్ సిఐ విశ్వనాథ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సైబర్ సెక్యూరి టీల విషయం పై కూలంకుషంగా విద్యార్థులకు సమాచారాన్ని అంది ంచారు. ప్రతి విద్యార్థి-విద్యార్థిని ఇంటర్నెట్ మొబల్ వాడుకలో తీసు కొనవలసిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వాడుతున్న విద్యార్థులు తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఫోన్ నంబర్లను, ఫోటోలను తెలియని వారికి పంపరాదని, అపరిచిత వ్యక్తుల నుండి వస్తున్న ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంద న్నారు. అనంతరం వన్ టౌన్ ఎన్.ఐ. షేక్ వలి మాట్లాడుతూ తమ పరిధిలో నమోదవుతున్న సైబర్ నేరాలను, వాటి పర్యవసానాలను వి ద్యార్థులకు ఉదహరణలతో వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరా లకు మోసపోకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యసంస్థల అధినేత డా. ఎం. తేజోమూర్తి, ఏ.ఓ. రాజగోపాల్, సీనియర్ అధ్యాపకులు రమణ ప్రసాద్, కంప్యూటర్ విభాగపతి బి. జగదీశ్వర్, అధ్యాపకులు శ్రీనివాసన్, చంద్రమౌళి, రఘురామ్, సౌజన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సినీ నటి సమంత

**తిరుమల మేజర్ న్యూస్ :** ప్రముఖ నటి సమంత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో సమంత స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శనానంతరం రంగా నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల నటి సమంతాను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు, అభిమానులు ఉత్సాహం చూపారు.



# కళాశాలను పరిశ్రమలతో అనుసంధానం చేసినపుడే దేశ అభివృద్ధి సాధ్యం - డా ఎన్. సునీల్ రాజ్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల లో ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంట్రాక్షన్ అనే కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ డా ఎన్.సునీల్ రాజ్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశానికీ అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్రతిభావంతులయిన విద్యార్థులను తీర్చి దిద్దాలంటే పరిశ్రమల సహకారం అవసం˘మ న్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు సరికొత్త సాంకేతికతలతో శిక్షణ ఇవ్వడం నేటి అవసరం అని, పరిశ్రమ అవసరాలు మరియు పాఠ్యప్రణాళిక మధ్య అంతరాన్ని, పరిశ్రమ అతిథి ఉపన్యాసాలు, వర్క్ షాప్లు, పరిశ్రమకు చెందిన నిపుణలతో పాఠ్యాంశాలను రూపొందించడం, ఇంటర్న్షిప్ శిక్షణలు, ప్రాయోజిత ప్రాజెక్టులు, వృత్తిపరమైన సంఘాలతో కలిసి కార్యకలాపాలు మొదలైన వాటి ద్వారా తగ్గించబడుతుందిని తెలిపారు. ఈ విధమయిన కార్యక్రమాలు ఐ టి పరిశ్రమల లో విద్యార్థుల ప్లేస్మెంట్ అవకాశాలను మెరుగుపంచ డానికి మరియు పరిశ్రమ వాతావరణాన్ని కళాశాలలో ఏర్పరచడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగు పరచుకొని మంచి భవిషతుకు ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఐటి పరిశ్రమకు చెందిన సాంకేతిక నిపుణులు జెరోమీ రాజదొరై ' ట్రెండ్స్ అండ్ రెవల్యూషన్ ఇన్ ఐటి ఇండస్ట్రీ'అనే అంశం పై,శ్రీ యామిని 'ఇంపాక్ట్ ఆఫ్ లో కోడ్ అండ్ ఐ' అనే అంశం పై,, శ్రీమతి కీర్తన కన్నణ్ 'యుటిలైజషన్ అఫ్ నో కోడ్ టెక్నాలజీ అండ్ క్లౌడ్' అనే అంశం పై, ముత్తు నంద శివ 'యుటిలైజషన్ అఫ్ లింక్డ్ ఇన్' అనే అంశం పై బి. టెక్ రెండవ మరియు మూడవ సంవత్సరం చదువుచున్నవిద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది .కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్. సుధాకరబాబు, ప్లేసెమెంట్ ఆఫీ సర్ డా,,జయకుమార్ వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్స్ పాల్ డాక్టర్ సరళా సోమవారం తెలిపారు. నేటి నుంచి అన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు 2012 సంవత్సరం సెప్టెంబరు 1వ తేదీ నుంచి 2014 సంవత్సరం ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2010 సంవత్సరం సెప్టెంబరు ఒకటి నుంచి 2014 వ సంవత్సరం ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రవేశ పరీక్షలో ఐదవ తరగతి స్థాయి సిలబస్ లో ప్రశ్నలు ఉంటయని అన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు తప్పనిసరిగా రావాలన్నారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మార్చి 31 లోపల దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు రుసుము ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.75 చెల్లించాలని అన్నారు. వివరాల కోసం స్థానిక మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# నిజాయితీ అధికారులంటేనే వైసిపికి పట్టారు

- దొంగ ఓట్ల గుట్టు బయట పడుతుందనే ఎస్పీ బదిలీ
- ఐపీఎస్ అధికారుల సంఘం స్పందించాలి.. పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నిజాయితీగల అధికారి జిల్లాలో ఉంటే తమ ఆటలు సాగ వని నిబద్ధత పనిచేసే అధికారులు వైసీపీ నాయకులకు నచ్చక జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్‌ను బదిలీ చేశారని, తిరుపతి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అధికారిని ఏ ఉద్దేశంతో ఎందుకు మార్చారో చెప్పాలని వైసీపీ ప్రభుత్వాన్ని తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ప్రశ్నించారు.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవడానికి ఒక వారం రోజులు ఉండగా ఈ విధమైన బదిలీలు దేనికి సంకేతమని, అన్ని రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు కూడా నివ్వెర పోతున్నారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి నాయుడు తో కలిసి ఆయన మాట్లాడారు. ఇది ఎంత మాత్రమూ ప్రజాస్వామ్యంలో అపహాస్యమయ్యేనని, ఈ నిర్ణయాలు తీసుకోవడం వల్ల న్యాయానికి ధర్మానికి విలువలు లేకుండా పోతున్నాయిన్నారు. ఎన్నికలకు సమాయత్తం అవుతున్న తరుణంలో బాధ్యతలు చేపట్టి 20 రోజులు కాకమునుపే వేరే చోటుకు ఎస్పీ మల్లికా గార్గ్ ను బదిలీ చేయడం వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. అంకితభావంతో రాజ్యాంగ విలువలు పాటిస్తూ పార్టీలకు అతీతంగా నిర్ణయాలు తీసుకునే జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ ను ఏ కారణం చేత బదిలీ చేస్తున్నారో చెప్పాలన్నారు. గతంలో జరిగిన తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక, నగరపాలక సంస్థ ఎన్నికలు, తిరుపతి టౌన్ బ్యాంక్ ఎన్నికలలో జరిగిన దొంగ ఓట్ల తంతుకు ఇప్పటికే చాలామంది అధికారులు సస్పెండ్ కావడం జరిగిందన్నారు. అయితే ఈ దొంగ ఓట్ల కేసు విచారణ దశలో ఉన్నందున, వీటిని తిరిగి తుది దశకు తీసుకువచ్చే ప్రమాదం ఉందని గ్రహించిన అక్రమ ఓట్ల సూత్రధారులు సీఎంపై ఒత్తిడి తెచ్చి ఎస్పీని బదిలీ చేసినట్టుగా ఆరోపించారు. శ్రీకాళహస్తిలో అక్రమంగా రౌడీ షీట్లు తెరవడంపై ఎస్పీకి వినతి పత్రం ఇవ్వడంతో, ఆమె అక్కడి పోలీసు వారిని ప్రశ్నించడంతో ఎన్నికలకు ఎస్పీ మల్లికా గార్గ్ తమకు సహకరించాలని పసిగట్టిన వైసిపి నాయకులు మంచి అధికారిణిగా గుర్తింపు పొందిన ఎస్పీని మార్చేశారన్నారు. దీనిపై ఐపీఎస్ సంఘం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, తోట వాసు, కరణం సందీప్, దిలీప్ రాయల్, శ్రీరామ్ బాబి, రంజిత్ నాయుడు, లోకేష్ రాయల్, పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా శివరాముడు బాధ్యతలు స్వీకరణ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో నూతన తహశీల్దార్‌గా శివరాముడు బాధ్యతలు చేపట్టారు. పూతల పట్టు నుండి చౌడేపల్లికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి, ప్రతి ఒక్కరూ పరిచయం చేసుకున్నారు. అనంతరం తాహశిల్దార్ తమ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, దిశా, నిర్దేశాలు సూచించారు. అనంతరం పోలింగ్ స్టేషన్లు సందర్శన కోసం వెళ్ళారు. ఆయన వెంట డిప్యూటీ తాహశిల్దార్ మాధవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, దిగువపల్లి గ్రామరెవెన్యూ అధికారి రాజన్న తదితరులు ఉన్నారు.

## టీడీపీ ప్రొఫెషనల్స్ వింగ్ అసెంబ్లీ అధ్యక్షులు నియామకం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చె న్నాయుడు ఆదేశాల మేరకు, చిత్తూరు జిల్లా, పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షులుగా లక్ష్మీపతి రాజు సాగి రాజు, పుంగనూరు నియోజ వర్గ ఇంచార్జి చల్లా రామచంద్రరెడ్డి చేతుల మీదుగా నియమకపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ దేరంగుల రాజంపేట పార్లమెంట్ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు, టిఎన్ఎస్ఎఫ్ సెక్రెటరీ గుణ శేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహబూబ్ బాషా



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహబూబ్ బాషా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. తనకు రాష్ట్ర పదవి రావడానికి కృషిచేసిన తిరుపతి నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ షరీఫ్ కు మహబూబ్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి సుపరిపాలన అందించే చంద్రబాబు నాయుడును రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేస్తానని, తిరుపతి నియోజకవర్గంలో తన వంతుగా అహర్నిశలు పార్టీకి పనిచేసే పార్టీ విజయం చేకూర్చుతానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు పుష్పగుచ్ఛాలి ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# జన సంద్రంగా మారిన శ్రీనివాస మంగాపురం..

- వైభవంగా గరుడసేవ
- శ్రీనివాస మంగాపురంలో పోటెత్తిన భక్తులు
- గొవింద నామస్మరణలతో పోటెత్తిన తిరుమాఢ విధులు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురం క్షేత్రం భక్తజన సంద్రమైంది. తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గరుత్మంతునిపై విహరించే దేవదేవుడిని దర్శించుకునేందుకు భక్తకోటి పోటెత్తింది. శ్రీనివాస మంగాపురం వీధులు గోవిందనామ స్మరణతో మార్మోగాయి. రహదారులన్నీ యాత్రికులతో నిండిపోయింది. చెన్నై నుంచి తీసుకొచ్చిన కొత్త గొడుగులతో గరుడోత్సవం కడువైభవంగా సాగింది. వేలాది మంది భక్తజన సంద్రంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరుడు తనకు అత్యంత ఇష్టమైన గరుడ వాహనంపై సోమవారం నాలుగు మాడ వీధుల్లో దర్శనమిచ్చారు. భక్తుల మధ్య చిన్న పాటి తోపులాటలు మినహా వాహనసేవ అంతా ప్రశాంతంగానే ముగిసింది. వాహన సేవను నిర్ణీత సమయం రాత్రి 7 గంటలకే ప్రారంభించారు. వాహనంపై ఉన్న ఉత్సవమూర్తిని ప్రతి భక్తుడూ దర్శించుకునేలా వాహనాన్ని అటూ ఇటూ తిప్పుతూ దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అధికంగా నిరీక్షించే ప్రాంతాల్లో హారతులతో కూడిన దర్శనం కల్పించారు. కూడళ్లలో ఎక్కువ సమయం వాహనాన్ని నిలిపి సాధ్యమైనంత ఎక్కువ మందికి దర్శనం కల్పించడంలో అధికారులు సఫలీకృతులయ్యారు. వాహన సేవను చాలా నిదానంగా ముందుకు సాగించారు . గతంలో ఎన్నడూ లేని విధంగా గ్యాలరీలు, బారికేడ్ల నుంచి జనం స్వామిని దర్శించుకుని తన్మయత్వం పొందారు.

**అడుగడుగునా నీరాజనాలు:** శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం గరుడ వాహనం సందర్భంగా అడుగడుగునా స్వామివారికి భక్తుల నీరాజనాలు పలికారు. కర్పూర హారతులు పడు తూ గోవిందనామ స్మరణలతో తిరుమాడ వీధులు మారుమోగుతాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన్ కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, జేఈవో వీరభద్రం, ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఎఈ వో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఆర్జిత ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

**మోహినీ అవతారంతో పల్లకి ఉత్సవం:** శ్రీనివాసమంగాపురంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఉదయం శ్రీవారు మోహినీ అవతారంతో పల్లకి ఉత్సవం లో ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం పల్లకి ఉత్సవం సిద్ధం చేశారు. భక్తులు అనేక మంది పాల్గొని స్వామివారి కర్పూర నీరాజనాలు సమర్పించారు.







# మహిళా రక్షణ టోల్ ఫ్రీ మొబైల్ యాప్‌పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం, విభాగం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక బాలాజీ కాలనీలో శ్రీపద్మావతి బాలికోన్నత పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థినులకు మహిళా రక్షణకై వున్న టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ కోనప్రభ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నప్పటికీ రోజు రోజుకి బాలికలు, మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు, హత్యలు పెరిగిపోతూ ఉండడం బాధాకరమన్నారు. మహిళా రక్షణకై ఉన్నటువంటి టోల్ ఫ్రీ నెంబర్లు, మొబైల్ యాప్స్ పైన ప్రతి ఒక్కరికీ అవగాహన వుండడం ఎంతో అవసరమని చెప్పారు. బాలికలు, మహిళలు అకస్మాత్తుగా ఇబ్బందుల్లో పడినా, తాము ప్రమాదంలో ఉన్నామని భావించినా ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ధైర్యంగా రక్షణకై ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్ ను వినియోగించుకొని ప్రమాదం నుండి బయటపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రక్షణకై ఉన్న డయల్100, 112, 181, 139 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్లు, ఏపీ పోలీస్ సేవా యాప్, దిశా యాప్ ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురుంచి వివరించారు. అనంతరం మహిళా రక్షణకై ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు మొబైల్ యాప్స్ పై తయారుచేసిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయినులు, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఇంద్రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత కోలా ఆనంద్ గెలుపునకు కదిలిన కమల దళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతో శ్రీకాళహస్తి పట్టణంలో గల బహదూర్ పేట, కుండేటివారి వీధి నందు పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ నేతలతో కలిసి గడపగడపకు వెళ్లి ఓటర్లకు కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను గురించి తెలియ చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విజయం మాదే అంటూ కమలనాథులు ఓటర్ చుట్టూ తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి, అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క ఓటరు గుర్తించి దేశం కోసం మరొక్కమారు నరేంద్రమోదీ కోసం – శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం ఒక్కసారి కోలా ఆనంద్ కుమార్ కోసం భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి కమలం గుర్తుకే మీ అమూల్య మైన ఓటును వేసుకొని దేశం కోసం, శ్రీకాళహస్తి నియోజకవర్గం కోసం ప్రతి ఓటరు కృషి చేయాలని బీజేపీ నేతలు ఓటర్లను కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు మార్పుకోరుతున్నారని జిల్లా సెక్రటరీ, శ్రీకాళహస్తి అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, ఓబీసీమోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢీల్లీ కుమార్, బీజేపీ సీనియర్ నేతలు జీవి ఆమర్నాధ్, ఇమ్మిడిశెట్టి మోహన్ రావు, గిరిధర్ సాయి, నాని పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్లలో ఉరకలెత్తిన ఉత్సాహం

## చంద్రబాబు బహిరంగసభ దృశ్యమాలిక

